APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | మంగళవారం | 24 మార్చి 2026 | సంపుటి : 17 | సంచిక : 196 | పేజీలు : 12 | వెల : 5/-



భారీగా తగ్గిన బంగారం ధరలు 2లో

## రిపోర్టర్లు కావలెను

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రికలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు

**96765 49223**

నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్

## స్పీకర్‌కు హైకోర్టు నోటీస్!





- దానం నాగేందర్‌కు సైతం
- కౌంటర్ వేయాలని ఆదేశాలు
- కాంగ్రెస్ నుంచి ఎంపీగా దానం పోటీపై బీజేపీ దావా
- ఏప్రిల్ 16న తదుపరి విచారణ

2లో

## సర్కారుపై హైకోర్టు సీరియస్



- రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ పెండింగ్‌పై అసహనం
- ఆర్థిక కార్యదర్శిపై ఉన్నత న్యాయస్థానం ఆగ్రహం
- తక్షణం కోర్టు ముందుకు రావాలని ఆదేశాలు జారీ
- అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో సమయం కోరిన ప్రభుత్వ న్యాయవాది
- అర్ధరాత్రి వరకైనా హాజరు కావాలని కోర్టు హుకుం

2లో

## ఆరు గ్యారంటీలపై బీఆర్ఎస్ సమరం


- హామీలకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్
- అసెంబ్లీలో ప్రైవేటు బిల్లు పెట్టేందుకు యత్నం
- స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు నోటీసిచ్చిన గులాబీలు
- సభాపతి నిర్ణయంపై సర్వత్రా సందిగ్ధత



**హైదరాబాద్, నీలగిరివార్త :**

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించేందుకు బీఆర్ఎస్ ప్రైవేటు బిల్లు ప్రతిపాదించింది. ఈ మేరకు ఆ పార్టీ ఎమ్మెల్యేలు శాసనసభ కార్యదర్శికి నోటీసులు ఇచ్చారు. అంతేకాకుండా బిల్లు ప్రతిని సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్‌కు అందజేశారు. బిల్లును ఈ సమావేశాల్లోనే అనుమతించాలని కోరారు. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించే ప్రైవేట్ మెంబర్ బిల్లుకు సంబంధించిన నోటీసును స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ ఎమ్మెల్యేలు అందజేశారు. ఈ ప్రైవేట్ మెంబర్ బిల్లుతో ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించే అవకాశం ఉంటుందని కేటీఆర్ వెల్లడించారు. అత్యంత కీలకమైన ఈ బిల్లును ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే ప్రవేశపెట్టడానికి అనుమతించాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు. స్పీకర్‌తో పాటు అసెంబ్లీ సెక్రటరీకి కూడా బిల్లుకు సంబంధించిన నోటీసులు అందజేశారు. కేటీఆర్ వెంట ఎమ్మెల్యేలు జగదీష్‌రెడ్డి, మల్లారెడ్డి,

మిగతా 2వ పేజీలో...



## కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

- డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా పార్టీలకు ప్రచారం
- దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియోలో ఉచిత ప్రసారం

2లో



## డ్రగ్స్ కేసులో కీలక పరిణామం

- నిందితులకు 3 రోజులు పోలీస్ కస్టడీ

2లో

# సవాళ్లకు ధీటుగా

- యుద్ధ ప్రభావం తట్టుకునేలా భారత్ సంసిద్ధం
- గల్ఫ్‌వార్‌తో దేశం ముందు పలు సవాళ్లు
- అధిగమించేందుకు అన్ని రకాలుగా చర్యలు
- దేశంలో సమృద్ధిగా ముడి చమురు నిల్వలు
- ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వ్యూహాలు
- లోక్‌సభలో ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడి



**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**

పశ్చిమాసియాలో పరిస్థితి ఆందోళనకరంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. సోమవారం ఆయన లోక్‌సభలో మధ్యప్రాచ్యంలో యుద్ధం గురించి ప్రసంగించారు. మూడు వారాలుగా యుద్ధం కొనసాగుతోందన్న ప్రధాని మోదీ.. భారత్ ఇంధన అవసరాలను పశ్చిమాసియా తీరుస్తోందన్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ యుద్ధం భారత్‌కు ఎన్నో సవాళ్లు తీసుకొచ్చిందని మోదీ అన్నారు. ప్రజలపై యుద్ధం తీవ్ర ప్రభావం చూపిస్తోందని కూడా ప్రధాని మోదీ వెల్లడించారు. పశ్చిమాసియాలో కోటి మందికిపైగా భారతీయులు ఉన్నారని, గల్ఫ్‌లో ఉన్న భారతీయుల రక్షణకు చర్యలు చేపట్టామని ప్రధాని మోదీ లోక్ సభలో చెప్పారు. 24 గంటలూ కంట్రోల్ రూమ్స్, హెల్ప్‌లైన్స్ ఏర్పాటు చేశామని, 3.75 లక్షల మంది భారతీయులు క్షేమంగా వెనక్కి వచ్చారని మోదీ తెలిపారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ కొరత లేకుండా చర్యలు చేపట్టామన్నారు. పశ్చిమాసియా పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నామని చెప్పారు. ఆయిల్, గ్యాస్, ఎరువుల సరఫరాకు హోర్ముజ్ జలసంధి కీలకమని మోదీ చెప్పారు. ఇంధన భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, దేశంలో 60 శాతం ఒఖఉ ఉత్పత్తి చేస్తున్నామని, 41 దేశాల నుంచి

మిగతా 2వ పేజీలో...

## ఇరాన్‌పై యుద్ధానికి బ్రేక్

- ట్రంప్ కాల్పుల విరమణ ప్రకటన
- తగ్గిన క్రూడాయిల్ ధరలు..
- ఊపిరి తీసుకోనున్న పశ్చిమాసియా దేశాలు



**వాషింగ్టన్ :**

అంతర్జాతీయ పరిణామాలు వేగంగా మారిపోతున్నాయి. హర్మ్యూజ్ జలసంధిని 48 గంటల్లో తెరవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అల్టిమేటం జారీ చేయడం.. ప్రతిగా తాము హర్మ్యూజ్ పూర్తిగా మూసివేస్తామని ఇరాన్ హెచ్చరికలతో యుద్ధం ఎటు వెళ్తుందోనన్న భయాలు నెలకొన్నాయి. దీంతో అంతర్జాతీయంగా చమురు ధరలు భగ్గుమనగా.. బంగారం, వెండి ధరలు భారీగా క్షీణించాయి. అయితే అనూహ్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై కాల్పుల విరమణ ప్రకటించారు. ఆ దేశ ఇంధన మౌలిక సదుపాయాలు, విద్యుత్ కేంద్రాలపై దాడులను ఐదు రోజుల వరకు వాయిదా వేయాలని

మిగతా 2వ పేజీలో...

## తెలంగాణ కేబినేట్ భేటీ

- పలు బిల్లులపై చర్చించిన మంత్రివర్గం
- గిగ్ వర్కర్ల సంక్షేమానికి బిల్లు తెచ్చే ప్రతిపాదన
- మెట్రో స్వాధీన ప్రక్రియ వేగవంతం చేయాలని నిర్ణయం
- అడ్వకేట్స్ రక్షణకు చట్టం రూపొందించే ఆలోచన
- సిఎం రేవంత్ అధ్యక్షతన కేబినేట్ భేటీలో పలు నిర్ణయాలు



**హైదరాబాద్, నీలగిరివార్త :**

ఈ అసెంబ్లీ సమావేశంలో ప్రవేశపెట్టాల్సిన మొత్తం 10 కీలక అంశాలపై కేబినేట్‌లో చర్చ జరిగినట్లు తెలుస్తోంది. సభలో ప్రవేశపెట్టాల్సిన మూడు ముఖ్య బిల్లులపై కేబినెట్ సభ్యులు సమగ్రంగా చర్చించారని సమాచారం. ముఖ్యంగా గిగ్ వర్కర్ల సంక్షేమ బిల్లుపై ప్రత్యేక దృష్టి సారించినట్లు సమాచారం. అసెంబ్లీ కమిటీ హాల్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం సోమవారం సాయంత్రం జరిగింది. రాష్ట్రంలో సుమారు 3నుంచి 4లక్షలమంది గిగ్‌వర్కర్లకు ప్రయోజనం చేకూరేలా ఈ బిల్లును రూపొందించినట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ బిల్లులో గిగ్ వర్కర్లకు సామాజిక భద్రత, సంక్షేమ పథకాలు అందించే విధంగా ప్రతిపాదనలు ఉన్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా కోర్‌అర్బన్ యాక్ట్ డ్రాఫ్ట్ బిల్లుపై కూడా కేబినెట్‌లో చర్చ కొనసాగినట్లు సమాచారం. మొత్తంగా ఈ సమావేశంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. విద్వేషపూరిత ప్రసంగాలు.. నేరాల

మిగతా 2వ పేజీలో...



## ఓఆర్ఆర్‌పై డిసిఎంను ఢీకొన్న కారు

- దివంగత మాగంటి కూతుళ్లకు ప్రమాదం

2లో



## నిమ్స్‌లో మందుల ధరలు కంట్రోల్ చేయండి

- మండలిలో ఎమ్మెల్సీ రమణ విమర్శలు

2లో



## తెలుగు రాష్ట్రాల్లో పీజీ మెడికల్ సీట్ల భర్తీ

- కౌన్సెలింగ్ పొడిగింపుపై సుప్రీంకోర్టు విచారణ

2లో

## ప్రైవేట్ ఆస్పత్రిలో అగ్నిప్రమాదం

2లో

## బియ్యం ఎగుమతుల్లో అక్రమాలు

- ప్రభుత్వ తీరుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శలు
- బియ్యం ఎగుమతులపై అసెంబ్లీలో రచ్చ
- హౌజ్ కమిటీ వేయాలని బీఆర్ఎస్ డిమాండ్
- హరీష్ వ్యాఖ్యలను తోసిపుచ్చిన మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్, నీలగిరివార్త :**

బియ్యం రవాణాపై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అసత్యాలు చెప్పారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఫిలిప్పీన్స్‌కు బియ్యం పంపడంలో కుంభకోణం జరిగిందని ఆరోపించారు. సీబీఐ, ఈడీ కేసులున్న ప్రేమ్‌చంద్ గార్గ్‌ను సలహాదారుగా పెట్టుకున్నారని ఆక్షేపించారు. ఆయన ఇప్పుడు ఎక్కడ ఉన్నారో ప్రభుత్వం చెప్పాలని హరీశ్ ప్రశ్నించారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన ఈ అంశంపై మాట్లాడారు. 'బియ్యం ఎగుమతి కోసం టెండర్లు పిలిచారా? నాఫెడ్‌కు అనుమతి ఇవ్వకుండా నామినేషన్ పద్ధతిలో ప్రైవేట్ సంస్థకు ఎందుకిచ్చారో చెప్పాలి. కాకినాడ పోర్టులో 7,500 టన్నుల బియ్యం ఉన్నది నిజమా.. కాదా? ఆ పోర్టులో గిడ్డంగి, నిర్వహణ ఛార్జీలు చెల్లిస్తున్నారా?లేదా?బియ్యం రవాణాలో కుంభకోణం జరిగింది. దీంతో ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగింది. ఈ అంశంపై హౌస్ కమిటీ వేసి నన్ను కూడా సభ్యుడిగా ఉంచాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. బియ్యం ఎగుమతులపై తెలంగాణ

మిగతా 2వ పేజీలో...



## ఎన్నికల అజెండా విస్మరించిన కాంగ్రెస్

- రైతుబంధు 15 వేలు అని,12వేలకు కుదింపు
- బడ్జెట్‌లో పెట్టినవి కూడా అమలు చేయరా?
- బడ్జెట్‌పై చర్చలో హరీష్‌రావు

2లో

## కాంగ్రెస్ హామీలకు దిక్కులేదు

- అవినీతిమయంగా రేవంత్ పాలన
- ప్రజలను మభ్యపెడుతున్న ప్రభుత్వం
- బడ్జెట్ మొత్తం అంకెల గారడీయే
- మండిపడ్డ మాజీమంత్రి లక్ష్మారెడ్డి



**జడ్చర్ల, నీలగిరివార్త :**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఎక్కడా కూడా అమలు కావడం లేదని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల పట్టణం అంబేద్కర్ కళాభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కాంగ్రెస్ పాలనపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పడి సగం రోజులు గడిచిపోయాయని, ఇచ్చిన హామీలు ఏమయ్యాయని, ఇంకెన్ని రోజులు ప్రజలను మభ్య పెడుతారని ప్రశ్నించారు. కాంగ్రెస్ సర్కార్ అత్యంత అవినీతిమయమైందని, మంత్రులు మధ్య వాటా పంచాయితీ ఎప్పుడూ చూడలేదని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులకు ప్రజల సంక్షేమం, అభివృద్ధిపై పట్టింపు ఉండదని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూడున్నర లక్షల కోట్లు అప్పు చేసిందని సీఎం రేవంత్

మిగతా 2వ పేజీలో...

## ఇది స్టీల్ సిటీకి ఫౌండేషన్

- ఈజ్ ఆఫ్ డూయింగ్ కాదు.. స్పీడ్ ఆఫ్ డూయింగ్
- ఆర్సెలార్ స్టీల్‌ప్లాంట్ పెట్టుబడి ఓ గొప్ప మలుపు
- ఉత్తరాంధ్ర సరికొత్త చరిత్రరాయబోతోంది
- స్టీల్ ప్లాంట్ శంకుస్థాపనలో ముఖ్యమంత్రి చంద్రబాబు




**అనకాపల్లి, నీలగిరివార్త :**

ఉత్తరాంధ్రలోని నక్కపల్లిలో సరికొత్త చరిత్ర రాయబోతున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. ఆర్సెలార్ స్టీల్‌ప్లాంట్ పెట్టుబడి ఓ గొప్ప మలుపు కాబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. నక్కపల్లి మండలం రాజయ్యపేటలో విశాఖ ఉక్కు కంటే అతిపెద్ద ప్లాంట్ రాబోతోందని, సోమవారం ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా ప్లాంట్‌కు భూమి పూజ జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్లాంట్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ 'ప్రపంచానికి ఏపీ సత్తా చాటిచెప్పే ప్రాజెక్ట్ ఈ స్టీల్‌ప్లాంట్. ప్రధాని మోదీ సహకారం తోనే ప్లాంట్ సాధ్యమైంది. స్టీల్‌ప్లాంట్ ఏర్పాటులో మంత్రి లోకేశ్ కృషి ఎంతో ఉంది. అన్నివిధాలా సహకరిస్తున్న పవన్ కల్యాణ్‌కు ధన్యవాదాలు. ప్లాంట్ ఏర్పాటుతో

మిగతా 2వ పేజీలో...

# దానం నాగేందర్ వ్యవహారంపై విచారణ

## నోటీసులు జారీ చేసిన హైకోర్టు





**హైదరాబాద్, నీలగిరివార్త :** ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు తెలంగాణ హైకోర్టు నోటీసులు ఇచ్చింది. బీజేపీ శాసన సభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. దానం నాగేందర్ పార్టీ మారిన వ్యవహారంలో స్పీకర్ తీర్పును కొట్టివేయాలని ఏలేటి పిటిషన్ దాఖలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన దానం నాగేందర్.. కాంగ్రెస్ నుంచి ఎంపీగా పోటీ చేశారని న్యాయ–స్థానం దృష్టికి ఏలేటి మహేశ్వర్ రెడ్డి తీసుకొచ్చారు. ఇతర పార్టీ నుంచి నామినేషన్ వేసిన రోజు నుంచే ఆయన్ను అనర్హుడిగా ప్రకటించాలని కోరారు. ఈ సందర్భంగా కర్ణాటక, బిహార్‌లో ఇలాంటి పిటిషన్లపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఆయన ప్రస్తావించారు. దీంతో కౌంటర్ దాఖలు చేయాలని దానం నాగేందర్‌తో పాటు స్పీకర్ గడ్డం ప్రసాద్, అసెంబ్లీ కార్యదర్శికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఏప్రిల్ 16వ తేదీకి వాయిదా వేసింది.


# రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ వ్యవహారం

## ఆర్థిక కార్యదర్శిపై హైకోర్టు ఆగ్రహం.. తక్షణం కోర్టు ముందుకు రావాలని ఆదేశం

**హైదరాబాద్, నీలగిరివార్త :** రిటైర్డ్ ఉద్యోగులకు వెంటనే బెనిఫిట్స్ చెల్లించాలని కోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ, ఏడాదిగా బెనిఫిట్స్ ఇవ్వకపోవడంతో ఆర్థిక కార్యదర్శి పై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈరోజు అర్ధరాత్రి వరకైనా కోర్టులోనే ఉంటాము.. ఆర్థిక కార్యదర్శి వ్యక్తిగతంగా కోర్టులో హాజరు కావాల్సిందేనంటూ ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాలను దిక్కరించిన ఆర్థిక కార్యదర్శిపై కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకోవాలని బాధితులు కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా సోమవారం వారి పిటిషన్‌కు విచారణకు వచ్చింది. ఈ పిటిషన్ విచారిస్తూ సోమవారం కోర్టులో వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆర్థిక కార్యదర్శికి ఆదేశించినప్పటికీ, కోర్టుకు రాకపోవడంతో న్యాయమూర్తి అసహనం వ్యక్తంచేశారు.అసెంబ్లీ కారణంగా కోర్టుకు హాజరు కాలే కపోయారని ప్రభుత్వం తరపు న్యాయవాది సమాధానమిచ్చారు. అసెంబ్లీ సమావేశాలు ఉన్నాయని ముందే తెలుసు కదా. రాలేనని ముందే చెప్తే మినహాయింపు ఇచ్చేవాళ్ళం. కానీ ఈరోజు ఎంత రాత్రయినా ఆర్థిక కార్యదర్శి కోర్టులో హాజరు కావాల్సిందేనని న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు.

# డ్రగ్స్ కేసులో కీలక పరిణామం

## నిందితులకు మూడురోజులు పోలీస్ కస్టడీ



**హైదరాబాద్, నీలగిరివార్త :** మొయినాబాద్ డ్రగ్స్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో అరెస్టైన నిందితులను పోలీస్ కస్టడీకి ఇవ్వడానికి కోర్టు అనుమతి ఇచ్చింది. మొయినాబాద్ డ్రగ్స్ కేసులో నిందితులుగా ఉన్న పైలెట్ రోహిత్‌రెడ్డి, రితేష్‌రెడ్డి, నమిత్ శర్మలను మూడు రోజుల పాటు పోలీస్ కస్టడీకి ఇవ్వాలని ఉప్పర్‌పల్లి కోర్టు ఆదేశించింది. విచారణలో భాగంగా మరిన్ని వివరాలు రాబట్టేందుకు పోలీసుల అభ్యర్థనపై కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. కోర్టు అనుమతితో నిందితులను రేపటి నుంచి కస్టడీకి తీసుకుని పోలీసులు విచారణ చేపట్టనున్నారు. ఈ కేసులో డ్రగ్స్ సరఫరా, నెట్‌వర్క్‌కు సంబంధించిన కీలక విషయాలను వెలికితీయాలని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికే ఈ కేసు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారగా, కస్టడీ విచారణలో మరిన్ని కీలక వివరాలు బయటపడే అవకాశం ఉందని పోలీసులు చెబుతున్నారు.

# నిమ్స్‌లో మందుల ధరలు కంట్రోల్ చేయండి

## మండలిలో ఎమ్మెల్సీ రమణ విమర్శలు



**హైదరాబాద్, నీలగిరివార్త :** నిమ్స్ ఆస్పత్రిలో మెడిసిన్స్ ధర అధికంగా ఉ ంటున్నాయని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎల్. రమణ తెలిపారు. ఉస్మానియా, గాంధీ ఆస్పత్రిలోనూ అదేవిధంగా అధిక ధరలు ఉంటున్నాయని పేర్కొన్నారు. బయటి మెడికల్ షాపు రేట్లతో సమానంగా మెడిసిన్స్ అమ్ముతున్నారని విమర్శించారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా శాసనమండలిలో ఎల్.రమణ మాట్లాడుతూ.. మందులు కొనలేక పేద రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వమే మందులు సరఫరా చేసి పేద రోగులకు ఉపశమనం కలిగించాలని కోరారు. అధిక ధరలకు మెడిసిన్స్ అమ్మే నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని ఎల్.రమణ డిమాండ్ చేశారు. సరిపడ స్టాక్ లేక బయటి మెడికల్ షాపులపై ఆధారపడాల్సి వస్తుందని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు.

# ఓఆర్ఆర్‌పై డిసిఎంను ఢీకొన్న కారు

## దివంగత మాగంటి కూతుళ్లకు ప్రమాదం




**హైదరాబాద్, నీలగిరివార్త :** దివంగత బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కూతుళ్ల ప్రయాణిస్తున్నవాహనం ప్రమాదానికి గురైంది. ఆదివారం రాత్రి మాగంటి కూతుళ్ల ప్రయాణిస్తున్న కారు ఓఆర్ఆర్‌పై గచ్చిబౌలి నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టు వైపు వెళ్తుండగా డీసీఎం వాహనాన్నిఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మాగంటి పెద్ద కూతురు అక్షరకు తీవ్రగాయాలు కాగా.. చిన్నకూతురుతోపాటు మరో వ్యక్తికి స్వల్పగాయాలయ్యాయి. దీంతో వారిని వెంటనే ఆస్పత్రికి తరలించారు. నార్సింగ్ పోలీస్ అకాడమీ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. పెద్ద కూతురు అక్షర చికిత్స అనంతరం కోలుకుంటుందని, చిన్న కూతురు స్వల్ప గాయాలపాలైందని కుటుంబసభ్యులు తెలిపారు. తమ స్నేహితులను ఎయిర్‌పోర్టులో వదిలిపెట్టి తిరిగి వస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది.

# తెలుగు రాష్ట్రాల్లో పీజీ మెడికల్ సీట్ల భర్తీ

## కౌన్సెలింగ్ పొడిగింపుపై సుప్రీంకోర్టు విచారణ



**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** తెలుగు రాష్ట్రాల్లో పీజీ మెడికల్ సీట్ల భర్తీ కౌన్సెలింగ్ పొడిగింపుపై సుప్రీంకోర్టులో సోమవారం విచారణ జరిగింది. తెలుగు రాష్ట్రాల్లో కౌన్సెలింగ్ పొడిగింపునకు సంబంధించి అనుమతి ఇవ్వకపోవడంపై వివరణ ఇవ్వాలని మెడికల్ కమిషన్‌కు సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. విద్యార్థులు పీజీ కోర్సుల్లో చేరేందుకు సిద్దంగా ఉన్నారని, సీట్లు వృథా కాకుండా చూడాలని సుప్రీంకోర్టు ధర్మాసనం సూచించింది. సీట్ల భర్తీ కౌన్సెలింగ్ పొడి గింపు అంశంపై విచారణను మంగళవారానికి వాయిదా వేసింది.

# ప్రైవేట్ ఆస్పత్రిలో అగ్నిప్రమాదం

**హైదరాబాద్, నీలగిరివార్త :** హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ పోలీసు స్టేషన్ పరిధి విజయనగర్ కాలనీలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. శృతి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి మూడో అంతస్తులో ఏసీ పేలడంతో భారీగా మంటలు చెలరేగాయి. దీంతో భయాందోళనకు గురైన సిబ్బంది, రోగులు బయటికి పరుగులు తీశారు. అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలికి చేరుకొని మంటలను ఆర్పుతున్నారు.

# భారీగా తగ్గిన బంగారం ధరలు

**హైదరాబాద్, నీలగిరివార్త :** అమెరికా–ఇరాన్ మధ్య దాడులు ముదురుతుండటం, వస్తువుల ధరలు పెరుగుతాయనే భయం, ప్రపంచవ్యాప్తంగా వడ్డీ రేట్లు పెరుగుతాయన్న ఆందోళనల వల్ల ప్రపంచ మార్కెట్లు తీవ్రంగా దెబ్బతింటున్నాయి. దింతో అంతర్జాతీయంగా బంగారం, వెండి ధరలు భారీగా పడిపోయాయి. సోమవారం 1 గ్రాము 24 క్యారెట్ల బంగారం ధర రూ.595 తగ్గి రూ.14,002, 22క్యారెట్ల ధర రూ.545 తగ్గి రూ. 12,835, 18 క్యారెట్ల ధర రూ.446 తగ్గి రూ.10,502. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.5,950 తగ్గి రూ.1,40,020, 22 క్యారెట్ల బంగారం ధర రూ.5,450 తగ్గి రూ.1,28,350, 18 క్యారెట్ల బంగారం ధర రూ.4,460 తగ్గి రూ.1,05,020 వద్ద చేరింది. హైదరాబాద్,వరంగల్,నిజామాబాద్, ఖమ్మంలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.14,002, 22 క్యారెట్ల బంగారం ధర రూ.12,835, 18 క్యారెట్ల బంగారం ధర రూ.10,502కు చేరింది. విజయవాడ, విశాఖపట్నం, అమరావతి, గుంటూరు, నెల్లూరు, కాకినాడ, తిరుపతి, కడప, అనంతపురంలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.14,002, 22 క్యారెట్ల బంగారం ధర రూ.రూ.12,835, 18 క్యారెట్ల బంగారం ధర రూ.10,502గా ఉంది. తెలుగు రాష్ట్రాల్లో కేజీ వెండి ధర రూ.15 తగ్గి రూ.230, కేజీకి రూ.2,30,000 వద్ద రూ.15,000 తగ్గింది.

# సకాలంలో ఉద్యోగులకు జీతాలు

- పెండింగ్ బిల్లులు కూడా త్వరలోనే చెల్లిస్తాం
- బిఆర్ఎస్ వదిలిన మూడు డీఏలకూ మోక్షం
- బకాయిలు చెల్లించలేక పదవీ విరమణ పెంచారు
- ఉద్యోగుల సమస్యలపై డిప్యూటీ సీఎం భట్టి



**హైదరాబాద్, నీలగిరివార్త :**

ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉ ందని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 15వ తేదీ తర్వాతే ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు చెల్లించేవారు.. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తేదీనే వేతనాలు చెల్లిస్తున్నామని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క అన్నారు. బిఆర్ఎస్ నేతలు పెండింగ్ లో పెట్టి వెళ్లిన మూడు డి ఏ ల ను మా ప్రభుత్వం చెల్లించిందని అసెంబ్లీలో చెప్పారు.

రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల భారం తప్పించుకునేందుకు గత ప్రభుత్వం ఉద్యోగుల పదవీ విరమణ వయసును మూడు సంవత్సరాలకు పెంచిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పదవి విరమణ వయస్సును 58 సంవత్సరాల నుంచి 61 సంవత్సరాలకు పెంచింది. నాలుగవ తరగతి ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 సంవత్సరాల నుంచి 65 సంవత్సరాలకు పెంచింది. ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంచడంతో 17వేల మంది ఉద్యోగుల పదవీ విరమణ ప్రయోజనాల భారం ప్రజా ప్రభుత్వం పైపడిందని అన్నారు. ఇప్పటికే ఉద్యోగుల మెడికల్ బిల్లులను మొత్తం క్లియర్ చేశాం. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి గత ప్రభుత్వం 40, 150 కోట్లు బకాయిలు పెట్టారు. ఈ విషయంపై సభలో శ్వేత పత్రం విడుదల చేసాం. ఆ బకాయిల్లో ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల మొత్తం 4,575 కోట్లు ఉన్నాయని వివరించారు. మా ప్రభుత్వం వచ్చాక ఉద్యోగుల పెండింగ్ బిల్లులు క్లియర్ చేసేందుకు ప్రతినెల 700 కోట్లు క్రమం తప్పకుండా చెల్లిస్తున్నాం. రాబోయే రోజుల్లో బకాయిలు త్వరితగతిన క్లియర్ చేసేందుకు ప్రతినెలా చెల్లించి 700 కోట్లను 1000 కోట్లకు పెంచాలని విధానపరమైన నిర్ణయం తీసుకునే ఆలోచన ఈ ప్రభుత్వం చేస్తుందని భట్టి అన్నారు. తాము ప్రతి సమస్యనూ మానవీయ కోణంలోనే చూ–స్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన మూడు డీఏ బకాయిలను గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని చెప్పారు. అవన్నీ త్వరలోనే చెల్లిస్తామని చెప్పారు. శా–సనసభలో ఆయన మాట్లాడారు. పదవీ విరమణ ప్రయోజనాలను గత ప్రభుత్వం చెల్లించలేదు. రిటైర్‌మెంట్ ప్రయోజనాలు చెల్లించలేకే పదవీ విరమణ వయసు పెంచారు. దీంతో మా ప్రభుత్వంపై అదనపు భారం పడింది. గత ప్రభుత్వం రూ.40,154 కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టింది. ఉద్యోగులకు కూడా రూ.4,571 కోట్లు బకాయిలు పెట్టింది. సాధ్యమైనంత త్వరగా ఉద్యోగులకు బకాయిలు చెల్లిస్తాం. మానవీయ కోణం ఉంది కాబట్టే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నాం. ఉ ద్యోగులకు నగదు రహిత ఆరోగ్య కార్డులు ఇస్తున్నాం అని చెప్పారు.

# ఎన్నికల అజెండా విస్మరించిన కాంగ్రెస్

- రైతుబంధు 15 వేలని, 12వేలకు కుదింపు
- బడ్జెట్‌లో పెట్టినవి కూడా అమలు చేయరా?
- బడ్జెట్‌పై చర్చలో బిఆర్ఎస్ నేత హరీష్ రావు

**హైదరాబాద్, నీలగిరివార్త :**



గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క సీజన్ కూడా ఎగ్గొట్టకుండా రైతుబంధు ఇచ్చిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఎకరానికి రూ.15వేలు ఇస్తామని ఈ ప్రభుత్వం ఎన్నికల అజెం డాలో, తొలి బడ్జెట్‌లో ప్రకటించి,తర్వాత దానిని రూ.12 వేలకు తగ్గించారని అన్నారు. మూడో పంటకు రైతుబంధు ఇవ్వాలని అడిగిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు ఒక సీజన్‌కే ఇస్తున్నారని అన్నారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా హరీశ్‌రావు సభలో మాట్లాడారు. ఒక సీజన్ రైతు భరోసా ఎగ్గొట్టి రుణామాఫీ చేశామని గొప్పలు చెప్పుకున్నారని ఎద్దేవా చేశారు. ' మొదటి బ్జడెట్‌లో పెట్టినట్లు ఎకరాకు రూ.15వేలు చొప్పున రైతు భరోసా ఇవ్వాలి. బ్జడెట్‌లో పెట్టినవి కూడా అమలు చేయకపోవడం సిగ్గుచేటు. ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రైతుభరోసా, పంటల బోనస్ ఇస్తున్నారు. రెండు బడ్జెట్లలో పెట్టిన పంటల బీమా ఈ బ్జడెట్‌లో మాయ మైంది. రైతు కూలీలకు ఏడాదికి రూ.12వేలు ఇస్తామని, రెండు బ్జడెట్‌లలో పెట్టారు. ఒక్కసారి కూడా ఇవ్వలేదు. జాబ్ క్యాలెం డర్ త్వరలోనే ప్రారంభిస్తామని గత బ్జడెట్‌లో చెప్పారు. ఈసారి ఆ ప్రస్తావనే లేదని హరీశ్ రావు అన్నారు. ఈ మేరకు అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్ సర్కారుపై నిప్పులు చెరిగారు. బ్జడెట్‌పై చర్చలో భాగంగా అసెంబ్లీలో మాట్లాడిన ఆయన ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో లోపా లనుఎండగొట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్క సీజన్ కూడా ఎగ్గొట్టకుండా రైతుబంధు ఇచ్చామని మాజీ మంత్రి హరీశ్‌రావు చెప్పారు. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే మూడు సీజన్‌లలో రైతు భరోసాను ఎగ్గింటిందని అన్నారు. కాంగ్రెస్ నేతలు ఎన్నికల ప్రచారం సందర్భంగా తాము అధికారంలోకి వస్తే ఎకరానికి రూ.15 వేలు రైతుబంధు ఇస్తామని హామీ ఇచ్చారని, ఈ మే–రకు ఎన్నికల అజెండాలో కూడా పెట్టారని హరీష్‌రావు గుర్తుచేశారు. తొలి బ్జడెట్‌లో ప్రకటించి, ఆ తర్వాత దాన్ని రూ.12 వేలకు తగ్గించారని మండిపడ్డారు. మా ప్రభుత్వాన్ని మూడో పంటకు కూడా రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేసిన రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు ఒక ఒక పంటకే ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. ఏటా ఒక సీజన్‌కే రైతు భరోసా ఇస్తూ.. రుణామాఫీ చేశామని గొప్పలు చెప్పుకున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

# ఆరు గ్యారంటీలపై బీఆర్ఎస్ సమరం

మొదటిపేజీ తరువాయి..

కేపీ వివేకానందా, సుధీర్‌రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, చింతా ప్రభాకర్, అనిల్ జాదవ్, మానిక్‌రావు, దాసోజ్ శ్రవణ్‌కుమార్ , శంభీపూర్ రాజు, మాదవరం కృష్ణారావు, కల్వకుంట్ల సంజయ్, కౌశిక్ రెడ్డి తదితరులున్నారు.



### పెన్షనర్ల బకాయలపై బీఆర్ఎస్ నిరసన

ప్రభుత్వ ఉద్యోగులు జీతభత్యాల విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్యంపై నిరసనగా బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు. రిటైర్డ్ ఉద్యోగుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చూపిస్తున్న మోసపూరిత వైఖరికి నిరసనగా సభ నుంచి వెళ్లిపోయారు. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ బెనిఫిట్స్ ఇవ్వడంలో అలసత్వం వహించడం, పీఆర్సీ డీఏ విషయంలో సీపీఎస్ విషయంలో, ఉద్యోగుల పట్ల ఈ ప్రభుత్వం చూపిస్తున్న మోసపూరిత వైఖరికి సభ నుండి వాకౌట్ చేశారు. రిటైర్డ్ ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గళమెత్తారు. వారి పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేలు కేపీ వివేకానందా , కల్వకుంట సంజయ్ సోమవారం అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడారు. రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన బెనిఫిట్స్ నెలకు రూ. 700 కోట్ల బకాయిలను చెల్లిస్తామని చెప్పి , ఇంతవరకు చెల్లించలేదని ఆరోపించారు. ఎంతోమంది ఉద్యోగులు వారి మనోవేదనను చెప్పుకోలేక, ఆరోగ్య సమస్యలతో చనిపోతున్నారని విచారం వ్యక్తం చేశారు. రిటైర్డు ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ ఎప్పుడు అమలు చేస్తారురని, 5 డీఏలు ఎప్పుడు ఇస్తారని ఎమ్మెల్యే సంజయ్ ప్రశ్నించారు. రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారో స్పష్టం చేయాలని కోరారు.

# బియ్యం ఎగుమతుల్లో అక్రమాలు

మొదటిపేజీ తరువాయి..

అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, హరీశ్ రావు మధ్య మాటల యుద్ధం సాగింది. ఫిలిప్పైన్ తో కు బియ్యం ఎగుమ తుల్లో భారీ కుంభకోణం జరిగిందని హరీశ్ రావు ఆరోపిం చారు. ఫిలిప్పిన్స్ తో ఒప్పందం కోసం గార్గ్ ను అడ్వైజర్ గా పెట్టుకున్నారని.. గార్గ్ అనే వ్యక్తి ఈడీ ,సీబీఐ కేసులు ఎదు ర్కొంటున్నాడని ఆరోపించారు. బియ్యం ఎగుమతుల కోసం ఎంఓయూ కుదుర్చుకున్నారా? అని ప్రశ్నించారు. కాకినాడ పోర్టులో 7,500 మెట్రిక్ టన్నుల బియ్యం.. ఏడాదిగా ముక్కి పోయాయని విమర్శించారు. బియ్యం ఎగుమతితో సివిల్ సప్లైస్ శాఖకు కోట్ల నష్టం జరిగిందని ఆరోపించారు. బియ్యం ఎగుమతిపై హౌస్ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. హరీశ్ వ్యాఖ్యలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ బియ్యాన్ని విదేశాలకు ఎగుమతి చేస్తున్నామని చెప్పారు. ఫిలిప్పిన్స్‌తో బియ్యం ఎగుమతులకు ఒప్పందం కుదు ర్చుకున్నామని చెప్పారు. బియ్యం ఎగుమతులపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం అని మండిపడ్డారు. ఏమీ తెలియకుండా స్కాం అంటూ హరీశ్ రావు ఆరోపిస్తున్నారని చెప్పారు. షిప్పింగ్ చార్జీలు, గోదాం ఛార్జీలు చార్జీలన్నీ ఫిలిప్పైన్స్ చూ–సుకుంటుందన్నారు. రైతులు పండించిన ప్రతీ ధాన్యపు గింజ కొంటున్నామని చెప్పారు. గత సర్కార్ కంటే ఎక్కువగా రైతులకు మేలు చేస్తున్నామని తెలిపారు. నేరుగా ఫిలిప్పైన్స్ మంత్రితోనే ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. అగ్రి మెంట్ చేసుకుని బియ్యాన్ని ఎగుమతి చేస్తున్నామని చెప్పారు ఉత్తమ్. మీరు సిఫారసు చేసిన వ్యక్తులకు బియ్యం ఇవ్వకుంటే స్కాం జరిగినట్టేనా అని హరీశ్ ను ప్రశ్నించారు ఉత్తమ్.

# సవాళ్లకు ధీటుగా

మొదటిపేజీ తరువాయి..

ఇంధనం కొనుగోలు చేస్తున్నామని మోదీ స్పష్టం చేశారు. దేశం లో 53 లక్షల మెట్రిక్ టన్నుల పెట్రోల్ రిజర్వ్ ఉన్నాయని, హోర్ముజ్ నుంచి మరిన్ని నౌకలు భారత్‌కు వస్తున్నాయని మోదీ వెల్లడించారు. రైల్వేల విద్యుదీకరణతో 180 కోట్ల లీటర్ల డీజిల్ ఆదా అయిందని కూడా మోదీ లోక్ సభలో చెప్పారు. ప్రపం చానికి ఆర్థికమాంద్యం ముప్పు పొంచి ఉందన్న ప్రధాని, భార త్‌పై మాంద్యం ప్రభావం పడకుండా చూస్తున్నామని, ఎలాంటి సంక్షోభాన్నైనా ఎదుర్కొనేందుకు సిద్ధమని మోదీ అన్నారు. ఖరీఫ్‌లో రైతులకు డీజిల్ కొరత లేకుండా చూస్తున్నామని, పవర్ ప్లాంట్స్‌కు కావాల్సినంత బొగ్గు నిల్వలు ఉన్నాయని మోదీ పేర్కొన్నారు. గల్ఫ్ సంక్షోభంపై పార్లమెంట్ మొత్తం ఒకే గళం వినిపించాలని మోదీ ఈ సందర్భంగా కోరారు. పశ్చిమాసియా సంక్షోభం.. ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై, ప్రజలపై ప్రతికూల ప్రభా వం చూపుతోంది. భారత్‌కు కూడా సవాళ్లు ఎదురవుతున్నాయి. మనకు ఎక్కువగా గల్ఫ్ నుంచే ముడిచమురు, గ్యాస్ వస్తోంది. యుద్ధం వల్ల ఇతర దేశాలతో జరిగే వాణిజ్యం దెబ్బతింటోంది. పశ్చిమాసియా ప్రాంతంలో దాదాపు కోటి మంది భారతీయులు నివసిస్తున్నారు. వాణిజ్య నౌకల్లోనూ అనేకమంది భారతీయ సిబ్బంది పనిచేస్తున్నారు. వారికి అవసరమైన సాయం అందిస్తు న్నాం. భారత దౌత్య కార్యాలయాలు సాధ్యమైనంత తోడ్పాటు అందిస్తున్నాయి. ఈ ప్రాంతంలోని దేశాధినేతలతో ఇప్పటికే రెండుసార్లు మాట్లాడాను అని అన్నారు. ప్రస్తుత సంక్షోభ సమ–యంలో భారతీయుల భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నాం. యుద్ధం మొదలైనప్పటి నుంచి 3.75 లక్షల మంది భారతీ–యులు అక్కడి నుంచి స్వదేశానికి చేరుకున్నారు. అదేవిధంగా దాదాపు వెయ్యిమంది విద్యార్థులు తిరిగి వచ్చారు. యుద్ధ ప్రభావిత దేశాల్లో సీబీఎస్‌ఈ ఇప్పటికే 10, 12వ తరగతి బోర్డు పరీక్షలను రద్దు చేసింది. పశ్చిమాసియా పరిణామాల విషయం లో కేంద్రం ప్రభుత్వం అప్రమత్తంగా ఉంది. అన్ని విధాలా సహా యం అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. అలాగే దేశీయంగా ఎల్‌పీజీ ఉత్పత్తిని పెంచుతున్నాం.దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ సరఫరా సజావుగా జరిగేలా నిరంతర ప్రయత్నాలు చేస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా ఇంధన సరఫరాదారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం. గతంలో 27 దేశాల నుంచి ఇంధనాన్ని దిగుమతి చేసుకునేవాళ్లం. ఇప్పుడు ఆ సంఖ్య 41కి పెరిగింది. మనవద్ద ప్రస్తుతం 53 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలు ఉన్నాయి. వీటిని 65 లక్షల మెట్రిక్ టన్నులకుపైగా పెంచే దిశగా కృషి చేస్తున్నాం అని వివరించారు.

ఇంధనంలో ఇథనాల్ కలపడాన్ని పెంచడం ద్వారా ఏటా ముడి చమురు దిగుమతులను 4.5 కోట్ల బ్యారెళ్ల మేర తగ్గించగ లిగాం. ప్రభుత్వ, పారిశ్రామిక రంగాల సంయుక్త కృషితో.. ఈ సంక్షోభం వల్ల తలెత్తే సవాళ్లను దీటుగా ఎదుర్కోగలమనే నమ్మకం ఉంది. యూరియా, ఇతర ఎరువుల విషయంలో రైతులకు సాధ్యమైనంతమేర సాయం అందిస్తూనే ఉంటాం. చర్చలు, దౌత్యం ద్వారా పశ్చిమాసియా సంక్షోభానికి శాంతి యుత పరిష్కారం సాధించేలా అన్ని పక్షాలను ప్రోత్సహిస్తున్నాం అని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు.

# కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

- డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా పార్టీలకు ప్రచారం
- దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియోలో ఉచిత ప్రసారం




**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**

నాలుగు అసెంబ్లీ ఎన్నికల వేళ భారత ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. జాతీయ, రాష్ట్ర స్థాయి రాజకీయ పార్టీలకు ఉచిత ప్రసార సమయం కోసం డిజిటల్ వోచర్లను కేటాయిస్తున్నట్టు ప్రకటించింది. దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియోలో మాత్రమే ఈ ఉచిత ప్రసార అవకాశం ఉంటుంది. త్వరలో అస్సాం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం ఈ ఉచిత ప్రసార అవకాశం కల్పించింది. ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951లోని 39ఏ సెక్షన్ కింద రాజకీయ పార్టీలకు ఈ అవకాశం కల్పిస్తున్నట్టు ఈసీఐ ఒక ప్రకటనలో తెలిపింది. ఎన్నికలు జరగనున్న ఐదు రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల్లో గుర్తిం పు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలకు ఐటీ ప్లాట్‌ఫాం ద్వారా ఈ డిజి టల్ టైమ్ వోచర్లు జారీ చేస్తున్నట్టు పేర్కొంది. ఈ బ్రాడ్‌కాస్ట్ విండో అభ్యర్థుల జాబితా విడుదలైన తేదీ నుంచి ప్రారం భమై పోలింగ్‌కు రెండ్రోజుల ముందు వరకూ కొనసాగుతుందని తెలిపింది.

# ఇరాన్‌పై యుద్ధానికి బ్రేక్

మొదటిపేజీ తరువాయి..

తమ బలగాలను ఆదేశించినట్లు చెప్పారు. దీంతో ఒక్కసారిగా పరిస్థితి మారిపోయింది. అంతర్జాతీయంగా చమురు ధరలు భారీగా పతనం కాగా.. తగ్గినట్లే తగ్గిన బంగారం, వెండి ధరలు మళ్లీ ఇరాన్‌పై దాడులను తాత్కలికంగా నిలిపివేస్తున్నట్లు ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు దిగి వచ్చాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 13 శాతం మేర పతనమై 96 డాలర్ల స్థాయికి చేరింది. అంటే ఒక్క ప్రకటనతో 17 డాలర్ల మేర దిగొచ్చింది. అలాగే, వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ సైతం 13 డాలర్లు క్షీణించి 85 డాలర్ల స్థాయికి చేరింది. పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో బంగారం, వెండి ధరలు సోమవారం ఉదయం భారీగా పతన–మయ్యాయి. ద్రవ్యోల్బణ భయాలు, డాలరు బలోపేతం కావడంతో వీటి విలువలు భారీగా క్షీణించాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ఔన్సు ఓ దశలో 4099 డాలర్లకు చేరింది. ట్రంప్ ప్రకటనతో మళ్లీ బంగారం పుంజుకొంది. సోమవారం రాత్రి 8 గంటల సమయానికి 4474 డాలర్లకు చేరింది. వెండి ఔన్సు 70 డాలర్లకు సమీపించింది. ఉదయం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల ఓ దశలో రూ.1.36 లక్షలు పలకగా.. రాత్రికి మళ్లీ రూ.1.46 లక్షలకు చేరింది. వెండి కిలో రూ.2.10 లక్షల నుంచి రూ.2.32 లక్షలకు పెరిగింది. ఇదే ప్రకటన స్టాక్ మార్కెట్ ముగియక ముందు వచ్చి ఉంటే మన మార్కెట్‌లు కూడా భారీ నష్టాల నుంచి గ్టటెక్కి ఉండేవని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# తెలంగాణ కేబినేట్ భేటీ

మొదటిపేజీ తరువాయి..

నిరోధక బిల్లు, తెలంగాణ ప్లాట్‌ఫామ్ ఆధారిత గిగ్ వర్కర్ల బిల్లు, తెలంగాణ అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లులకు ఆమోదం తెలిపింది. ఎల్అండ్‌టీ నుంచి మెట్రో స్వాధీన ప్రక్రియ వేగవంతం చేయాలని నిర్ణయించింది. ప్రభుత్వం తరఫున లావాదేవీల నిర్వహణ బాధ్యతను హెచ్ఎంఆర్ఎల్‌కు అప్పగించింది. కులగణనపై జస్టిస్ సుదర్శన్‌రెడ్డి కమిటీ ఇచ్చిన నివేదికకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. నిపుణుల కమిటీ నివేదికను పరిశీలించే బాధ్యత క్యాబినెట్ సబ్‌కమిటీకి అప్పగించింది. రోహిత్ వేముల చట్టం విధివిధానాల కోసం సబ్ కమిటీ ఏర్పాటు చేస్తూ తీర్మానించింది. ఈ కమిటీ ఛైర్మన్‌గా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కమిటీ సభ్యులుగా మంత్రులు దామోదర రాజనరసింహా, శ్రీధర్‌బాబు, ఉత్తమ్‌కుమార్, పొన్నం ప్రభాకర్ వ్యవహరించనున్నారు.

# కాంగ్రెస్ హామీలకు దిక్కులేదు

మొదటిపేజీ తరువాయి..

రెడ్డి అసెంబ్లీలో చెప్పారని, బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రెండు లక్షల ఎనభై వేల కోట్లు మాత్రమే అప్పు చేసిందని కేంద్రం పార్లమెంట్‌లో చెప్పిందని గుర్తు చేశారు. మూడేండ్లు పూర్తి కాక ముందే మూడున్నర లక్షల కోట్లు అప్పు చేసి ఏం చేశారని ప్రభుత్వాన్ని లక్ష్మారెడ్డి నిలదీశారు. బీఆర్ఎస్ చేసిన అప్పులు కడుతున్నామని అవాస్తవాలు చెబుతున్నారని విమర్శించారు. మూడున్నర లక్షల కోట్ల అప్పుతో మీరు చేసిన పనులు కనిపించడం లేదు. ప్రాజెక్టులు లేవు. సంక్షేమం లేదు. హామీల అమలు లేదని అన్నారు. రైతు భరోసా నిధులు మూడుసార్లు ఎగ్గొట్టి మోసం చేశారని ఆరోపించారు. బ్జడెట్ లో అంకెల గారడీతో అభివృద్ధి సాధ్యం కాదని, పేపర్ లో మాత్రమే అంకెలను అటు ఇటు మార్చి చెప్పినంత మాత్రాన క్షేత్రస్థాయిలో ఫలితాలు రావని పేర్కొన్నారు

# ఇది స్టీల్ సిటీకి ఫౌండేషన్

మొదటిపేజీ తరువాయి..

ఉత్తరాంధ్ర రూపురేఖలు మారబోతున్నాయి. ఇది స్టీల్‌ప్లాంట్‌కు శంకుస్థాపన కాదు.. స్టీల్ సిటీకి ఫౌండేషన్. అని అన్నారు. ఉత్తరాంధ్రలోని నక్కపల్లిలో కొత్తచరిత్ర లిఖిస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమకంటే.. అతిపెద్ద పరిశ్రమ రాజయ్యపేటలో ఏర్పాటు కాబోతోందన్నారు. ఆర్సెలార్ మిత్తల్ పెట్టుబడిని గొప్ప మలుపుగా అభివర్ణించారు. భారత్‌లోనే అతిపెద్ద స్టీల్‌ప్లాంట్ నక్కపల్లిలో ఏర్పాటు కాబోతోంది. ప్రపంచంలోనే నెంబర్‌వన్ ఉక్కు పరిశ్రమగా ఆర్సెలార్ మిత్తల్ స్టీల్‌ప్లాంట్ కాబోతోంది. కేంద్రం సహకారం ఉండటం వల్లే ఈ ప్లాంట్ సాధ్యమవుతోందని అన్నారు. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చాం. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన చేస్తామని హామీ ఇచ్చాం. ఇచ్చిన హామీలను 20 నెలల్లో పూర్తి చేశాం. ఏ పని తలపెట్టినా బేషరతుగా మద్దతిస్తున్న పవన్ కల్యాణ్‌కు ధన్యవాదాలు. ఈ ప్రాజెక్టు తీసుకొచ్చేందుకు ప్రణాళికాబద్ధంగా పని చేసిన లోకేశ్‌కు అభినందనలు. 5,465 ఎకరాల్లో ఆర్సెలార్ స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు కాబోతోంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి ఉపాధి లభిస్తుంది. ఈ ప్రాజెక్టును రెండు దశల్లో పూర్తి చేస్తాం. ఇవాళ స్టీల్‌ప్లాంట్‌కే కాదు.. స్టీల్ సిటీకి పునాది వేశాం. 2028 డిసెంబర్ నుంచి స్టీల్ ఉత్పత్తి ప్రారంభమవుతుంది. ఈ ప్లాంట్ ద్వారా ఈ ప్రాంత రూపురేఖలే మారిపోతాయి. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వైపు వెళ్తున్నాం... అని అన్నారు.


printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist), Telangana. Published at V.M.PUB-LICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# ప్రభుత్వ భూములపై అధికారుల చర్యలేవి

- ప్రభుత్వ ఆస్తులను కాపాడటంలో మండల అధికారుల నిర్లక్ష్యం- ప్రభుత్వ భూముల పట్టాల విషయంలో స్పందించని అధికారులు
- కలెక్టర్ కీ ఫిర్యాదు చేస్తామంటున్న గ్రామస్తులు
- బిజెపి ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు :- మొగిలి రామకృష్ణ

**అన్నపురెడ్డిపల్లి, మార్చ్ 23,**

**నిలగిరి వార్త న్యూస్:-**






ఓవైపు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ ఆస్తులను,ప్రభుత్వ భూములను ప్రతిష్టాత్మకంగా తీసుకొని హైడ్రా పేరుతో కాపాడుకుంటూ వస్తుంటే మండలంలో మాత్రం ఇందుకు విరుద్ధంగా అధికారులు ప్రభుత్వ ఆస్తులైనా,ప్రభుత్వ భూములైనా, తమకు పట్టవన్నట్టుగా తమకేమీ సంబంధం లేదన్నట్టు పత్రికల్లో సైతం కథనాలు వస్తున్న స్పందించకపోవడం ప్రజల్లో తీవ్ర విమర్శలకు దారితీస్తుంది,సోమవారం అబ్బుగూడెం గ్రామంలో ప్రభుత్వ భూములను ఉప సర్పంచ్ సుమారు 8 ఎకరాల ప్రభుత్వ భూమిని అక్రమంగా పట్టాలు చేసుకున్నారు అన్న కథనంపై ప్రభుత్వ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తుండటం,కనీసం పత్రికల్లో వార్త వచ్చింది కదా ఒక్కసారైనా వాస్తవాలు ఏమిటో చూద్దాం అన్న కనీస ఆలోచన లేకుండా వ్యవహరిస్తున్నారని, గ్రామస్తులు కొంతమంది ఆరోపిస్తున్నారు,, త్వరలో తాము ఉన్నతాధికారులను, కలెక్టర్ ను కలిసి వారికి ఫిర్యాదు చేస్తామని మండలంలో అధికారుల తీరుపై వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు కలగజేసుకొని ప్రభుత్వ భూమి పట్టాలు చేయించుకొని దర్జాగా అనుభవిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ భూములను రక్షించాలని వారు కోరుతున్నారు.

# భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ఆశయాలను కాపాడుతాం

- మేకల రవి, ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ భారత స్వాతంత్ర్య సమరయోధులు భగత్ సింగ్ రాజ్ గురు సుక్దేవ్ 95వ వర్ధంతి సందర్భంగా సోమవారం ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో వరంగల్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి వరంగల్ చౌరస్తా వరకు కాగడాల ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు మేకల రవి మాట్లాడుతూ, భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ఆశయాలను కాపాడడం ప్రతి యువకుడి బాధ్యత అని తెలిపారు. దేశ సమైక్యతను కాపాడేందుకు, విప్లవ వీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఈ కాగడాల ప్రదర్శన నిర్వహించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు శరత్ ఏఐఎస్ఎఫ్ వరంగల్ జిల్లా కార్యదర్శిమస్కా సుధీర్ ఏఐవైఎఫ్ వరంగల్ జిల్లా కార్యదర్శి, దండు లక్ష్మణ్ ఏఐవైఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు,సంఘీ ఎలేందర్ డి హెచ్ పి ఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి,బెజ్జంకి యాకంబ్ర చారి బీసీ హక్కుల సాధన సమితి నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్ర గవర్నర్ ను భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి తిరు కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానించిన

- దేవాదాయ ధర్మాదాయశాఖమంత్రి కొండ సురేఖ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

సోమవారం లోక్ భవన్ లో గౌరవ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లని మర్యాదపూర్వకంగా కలిసి భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో మార్చి 27న నిర్వహించనున్న శ్రీ సీతారాముల తిరు కళ్యాణ మహోత్సవానికి ఆహ్వాన పత్రికను ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి అందజేసి గవర్నర్ ని ఆహ్వానించిన దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్ భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులుకోరం కనకయ్య, ఆలయ అర్చకులు ఆలయ ఈఓ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# అడవులను కాపాడితేనే దేశం సుస్థిరంగా ఉంటుంది

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ అటవీ దినోత్సవం, పిచ్చుకల దినోత్సవం పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర పాల్గొని కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు.ముందుగా కార్యక్రమంలో భాగంగా అటవీ శాఖ కార్యాలయం నుండి డిగ్రీ కళాశాల వరకు అవగాహన ర్యాలీ నిర్వహించబడింది. అధికారులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పర్యావరణ పరిరక్షణపై నినాదాలు చేశారు.ఈ సందర్భంగా సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, "మొక్కలు నాటడం ద్వారా పచ్చదనం పెంపొందించవచ్చని కళాశాలలో ఉన్న ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ప్రతి పుట్టినరోజున ఒక మొక్క నాటడం అలవాటు చేసుకోవాలి" అని సూచించారు. "అటవీ సంరక్షణే దేశ సంరక్షణ" అనే నినాదంతో ప్రజల్లో అవగాహన పెంపొందించాలని ఆయన పిలుపునిచ్చారు. పిచ్చుకల సంరక్షణపై కూడా దృష్టి సారించాలని, ఇంటి వద్ద నీటి గిన్నెలు ఉంచడం, చిన్న గూళ్లు ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు.

జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ, "ప్రాణవాయువు లేకుండా మానవ జీవనం సాధ్యం కాదు. అడవులు, చెట్లు మన జీవనాధారాలు. ప్రకృతిని నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ తరాలు తీవ్రమైన సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది" అని తెలిపారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటి దాన్ని సంరక్షించాలని, విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో ముందుండాలని పిలుపునిచ్చారు.అటవీ శాఖ అధికారిణి నిఖిత, ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, ప్రిన్సిపల్ తదితర అధికారులు పర్యావరణ పరిరక్షణకు తమ మద్దతు తెలిపారు. పోలీస్, అటవీ శాఖ అధికారులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.సమావేశం లో సారధి కళాకారులు తమ గీతాలతో "చెట్టూ చెట్టమ్మను నేనుడ చెట్టును నేనురాడ మనిషి మనుగడకు




జీవం పోసే అమ్మ" వంటి నినాదాలతో కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అటవీ సంరక్షణ, పరిరక్షణ పోస్టర్ ను ఆవిష్కరించారు.

# సామాజిక సేవకులను గుర్తించడం స్వచ్ఛంద సంస్థల బాధ్యత

- ఏనుగు నరసింహారెడ్డి ఐఏఎస్
- మరుగునపడిన స్వచ్ఛంద సేవకులను గుర్తించిన విపంచి ఫౌండేషన్





**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ ) కుత్బుల్లాపూర్ :**

హైదరాబాదు లోని రవీంద్ర భారతి లో బాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యం తో విపంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ పరాభవ నామ ఉగాది 2026 పురస్కారాల కార్యక్రమాన్ని విపంచి ఫౌండేషన్ అధ్యక్షుడు అనుముల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి తెలంగాణ భాషా సాంస్కృతిక సంచాలకులు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి ఐఏఎస్, ముఖ్యఅతిథిగా హాజరై, అవార్డు గ్రహితలకు ఉగాది పురస్కార పత్రం, మెమెంటో, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏనుగు నరసింహారెడ్డి మాట్లాడుతూ వివిధ రంగాలలో కృషి చేసిన వారిని గుర్తించి వారికి అవార్డు ఇవ్వడం వలన వారు అధిక ఉత్సాహంగా పనిచేస్తారని వారు అన్నారు. విపంచి ఫౌండేషన్ ద్వారా చేయడం ఎంతో అభినందనీయమని, ఫౌండేష చేస్తున్న పలు సేవలను ఈ సందర్భంగా వారు ప్రశంసించారు. గ్రామీణ ప్రాంతాలలో ఉంటూ సేవలు చేస్తున్న పలు రంగాలకు చెందిన వ్యక్తులను, సంస్థలను గౌరవించడం ఎంతో శుభపరిణామం అని వారు తెలిపారు. వివిధ రంగాలలో నిష్ణాతులైన ఉద్దండులను ఒకే వేదికపై చేర్చడం ఫౌండేషన్ కృషి అనిర్వచనం అని వారు పేర్కొన్నారు.

**వివిధ రంగాలలో కృషిచేసిన అవార్డు గ్రహీతలు**

ఆచార్య ఏ ఏ ఎన్ రాజు – జీవన సాఫల్య పురస్కారం, చలపాక ప్రకాష్ –సాహిత్యం, తౌౖర రమేష్ – పాత్రికేయ రంగం, రాయపోలు అనంతనారాయణ – విద్య, దాయం ఝాన్సీ రాజిరెడ్డి – గ్రామీణ గ్రంథాలయం, దేవిన శ్రీనివాస్ – కళా రంగం వీరికి ముఖ్య అతిథి ఏనుగు నరసింహారెడ్డి చేతుల మీదుగా పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి నామోజీ బాలా చారి మాట్లాడుతూ మరుగున పడుతున్న గ్రామీణ కళలను తట్టి లేపుతూ, గ్రామాలకు ఉతం ఇస్తున్న విపంచి ఫౌండేషన్ ను వారు కొనియాడారు. "స్టార్ట్ లైబ్రరీ సేవ్ లైబ్రరీ " అనే నినాదంతో గ్రామ గ్రామాన గ్రంథాలయాల ఏర్పాటు కోసం పరితపిస్తున్న విపంచి ఫౌండేషన్ వారు ప్రశంసించారు.పోలోజు రాజు, వెంకటాచారి, నకిరేకంటి సతీష్, పాండు లు పాటలు పాడి సబికులను ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ గాదె వినోద్ రెడ్డి, కల్లూరి రమేష్, విపంచి ఫౌండేషన్ గౌరవ సలహాదారుడు అందోజు నాగభూషణం, కమిటీ సభ్యులు గడ్డం సత్యనారాయణ,



నరసింహ చారి, అనుముల అక్షయ, బూరుగు గోపికృష్ణ, కూరెళ్ల ఉపేందర్, అక్షిత, సాయిచంద్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బడ్జెట్‌ను సవరించాలి.. రూ. 25 వేల కోట్లు కేటాయించాలి పొలాస నరేందర్ డిమాండ్

- 56 శాతం జనాభాకు 3 శాతం నిధులేనా? బడ్జెట్‌పై బీసీ సాధికారిత సంఘం ఇంచార్జ్ పొలాస నరేందర్ ఆగ్రహం!
- బీసీ బడ్జెట్‌ను రూ. 25 వేల కోట్లకు పెంచాలి.. కామారెడ్డి డిక్లరేషన్ హామీలను నెరవేర్చాలని డిమాండ్!

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్‌లో బీసీ సామాజిక వర్గాలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఉత్తర తెలంగాణ బీసీ సాధికారిత సంఘం ఇంచార్జ్ పొలాస నరేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. రూ. 3,24,234 కోట్ల భారీ బడ్జెట్‌లో 56.33 శాతం ఉన్న బీసీలకు కేవలం రూ. 12,511 కోట్లు అంటే 3.8 శాతం మాత్రమే కేటాయించడం ఏ లెక్కన సరిపోతుందని ఆయన ప్రశ్నించారు. ఇది కేవలం అంకెల గారడీయేనని, బీసీల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిన్నచూపుకు ఇది నిదర్శనమని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో ఏడాదికి రూ. 20 వేల కోట్లు, ఐదేళ్లలో లక్ష కోట్లు కేటాయిస్తామని ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ఆయన నిలదీశారు. ప్రస్తుత కేటాయింపులు బీసీ వర్గాల్లో తీవ్ర నిరాశను నింపాయని, వెంటనే బడ్జెట్‌ను సవరించి కనీసం రూ. 25 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు, బీసీ సబ్ ప్లాన్‌కు చట్టబద్ధత వంటి కీలక వాగ్దానాలను ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. ఆడంబరాలకు, ప్రచారాలకు చేసే అనవసర ఖర్చులను తగ్గించి ఆ నిధులను బీసీల సంక్షేమానికి మళ్లించాలని, అవసరమైతే అప్పులు తెచ్చైనా సరే జనాభా ప్రాతిపదికన బీసీలకు నిధులు సమకూర్చాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# శంకర్ నగర్ కాలనీ హయత్ నగర్ లో శ్రీ కాలగ్యాన్ ప్లే స్కూల్ ప్రారంభం







**హయత్ నగర్ నీలగిరి వార్త (మార్చి23):**

హయత్ నగర్ డివిజన్ శంకర్ నగర్ కాలనీ రోడ్ నెంబర్ 5 లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ కాలగ్యాన్ ప్లే స్కూల్ ను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కడప శ్రీ అచలానంద ఆశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విరజానంద స్వామీజీ ముఖ్య అతిథిగా విచ్చేసి స్కూల్ నిర్వాహకులు శనగపాటి సునీల్ కుమార్, అనంతలక్ష్మిలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి స్కూల్ ను ప్రారంభించారు. హయత్ నగర్ లో శ్రీ కాలగ్యాన్ ప్లే స్కూల్ ను ప్రారంభించినందుకు నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. విద్యార్థులకు అత్యుత్తమమైన విద్యను అందించాలని ఆయన నిర్వాహకులకు సూచించారు. వారు ఇలాంటి పాఠశాలలు మరిన్ని ప్రారంభించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శనగపాటి సునీల్ కుమార్, అనంతలక్ష్మి మాట్లాడుతూ.. తమకు విద్యారంగంలో ఉన్న అపార అనుభవంతో ఇక్కడ స్కూల్ ప్రారంభించామన్నారు. ఈ ప్రీ స్కూల్లో రెండు నుంచి ఆరేళ్ల లోపు చిన్నారులకు ప్రవేశం కల్పిస్తామని తెలిపారు. ప్రీ స్కూల్ కు వచ్చే విద్యార్థులకు యూకేజీ వరకు మెరుగైన ఆంగ్ల బోధనతో పాటు సులువుగా అర్థమయ్యేలా అక్షర మాల, కలర్ఫుల్ వాల్ రైటింగ్స్, చిత్రాలు తదితర వసతులు సమకూర్చామన్నారు మరియు గేమ్స్, ఆటపాటలు, ఫిట్నెస్, యోగా, డిజిటల్ క్లాసెస్ తో విద్యార్థులకు బోధన ఉంటుందని తెలియజేశారు. విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దేందుకు ప్రీ స్కూల్ దోహదపడనుందని, తమ స్కూల్ లో విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడానికి చిన్నతనం నుంచే పునాది వేస్తామన్నారు. తాము కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా అతి తక్కువ ఫీజుతో నాణ్యమైన విద్యను అందిస్తామన్నారు. తమ స్కూల్లో అనుభవజ్ఞులైన టీచర్లు, ఆయాలు ఉన్నారని, విద్యార్థులను నిరంతరం పర్యవేక్షిస్తారని తెలిపారు. పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అడ్మిషన్ల ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని, విద్యార్థుల తల్లిదండ్రులు స్కూలుకు విచ్చేసి తమని సంప్రదించాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో శనగపాటి బ్రహ్మానందం, నొస్సం వీరభద్ర స్వామి, శింగల్ రెడ్డి ఈశ్వర్ రెడ్డి, సుబ్బారెడ్డి, టీచర్లు, సిబ్బంది, బంధుమిత్రులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మొబైల్ బేస్ స్టేషన్ తో రేడియేషన్ సమస్యలు తొలగించాలని డి సి కి వినతి పత్రం

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

శేరిలింగంపల్లి నియోజకవర్గం హఫీజ్ పేట్ డివిజన్ అంబేద్కర్ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రక్కన గల శ్రీశైలం అను వ్యక్తి యొక్క భవనం పైన ఏర్పాటు చేయబడ్డ మొబైల్ బేస్ స్టేషన్ కారణంగా పాఠశాల యందు చదువుతున్న విద్యార్థులకు ఈ ప్రాంతములోని వృద్ధులకు తీవ్రమైన రేడియేషన్ సమస్యలు తలెత్తుతున్నందు వలన తక్షణం దానిని తొలగింప జేయవలిసిందిగా డిప్యూటీ కమిషనర్ శశిరేఖకు అంబేద్కర్ నగర్ వాసులు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గోపాల్, యాదగిరి, కేశవ్, నరేందర్ , సీతారాం, శోభన్ బాబు, జ్ఞానేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.




# నానకరాంగూడ చౌరస్తాలో దేవరకొండ బాలకృష్ణ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

నానకరాంగూడ స్టార్ హాస్పిటల్ సర్కిల్ దగ్గర వేసవికాలం ప్రజల దాహార్తిని తీర్చేందుకు బాలక్రిష్ణ దేవరకొండ మరియు వారి మిత్రబృందం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలోదేవరకొండ అనిల్ కుమార్ సింగదసరి వినోద్, దేవరకొండ కేశవ్,డప్పు దినాకర్,దేవరకొండ కమలేష్,రాదన్నోళ్ళ శ్రీకర్, జక్కుల జైరాజ్ తదితరులు పాల్గొన్నారు.




# షాద్‌నగర్‌లో తీవ్రమైన ఇంధన కొరత పశ్చిమాసియా ఉద్రిక్తతల ప్రభావంతో వాహనదారుల బారులు

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్‌నగర్:**

పశ్చిమాసియా (వీఆసఎశ్రీవ ఝఖర్) ప్రాంతంలో నెలకొన్న అస్థిరత మరియు యుద్ధ వాతావరణం ప్రభావం స్థానిక షాద్‌నగర్ పట్టణంపై తీవ్రంగా పడింది. అంతర్జాతీయంగా చమురు సరఫరా గొలుసు దెబ్బతినడంతో పట్టణంలో పెట్రోల్, డీజిల్ నిల్వలు నిండుకుని ఇంధన కొరత పరాకాష్టకు చేరింది.

**ముఖ్య అంశాలు:**

మూతపడ్డ బంకులు: పట్టణంలోని మెజారిటీ పెట్రోల్ బంకులు 'నో స్టాక్' బోర్డులు పెట్టడంతో వాహనదారులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.
ఒక్కటే ఆధారం: ప్రస్తుతం పట్టణంలో కేవలం కొత్తాపేట రోడ్డులోని ఒక్క బంక్‌లో మాత్రమే ఇంధనం అందుబాటులో ఉండటంతో వాహనదారులు అక్కడికి భారీగా పోటెత్తారు.

**స్తంభించిన రవాణా:**

ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లతో పాటు లారీలు కూడా కిలోమీటర్ల మేర క్యూ కట్టాయి. గంటల తరబడి వేచి చూస్తున్నా ఇంధనం దొరకని పరిస్థితి నెలకొంది.

**రైతుల ఆందోళన:**

వ్యవసాయ పనులకు డీజిల్ దొరకకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంట పొలాలకు నీరు అందించే మోటార్లకు, ట్రాక్టర్లకు డీజిల్ అందక సాగు పనులు నిలిచిపోయాయి.



**అధికారులకు విజ్ఞప్తి:**

ఈ అసాధారణ పరిస్థితుల దృష్ట్యా జిల్లా యంత్రాంగం మరియు పౌర సరఫరా శాఖ అధికారులు తక్షణమే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. కృత్రిమ కొరత ఏర్పడకుండా చూడాలని, అత్యవసర ప్రాతిపదికన ఇంధన నిల్వలను పునరుద్ధరించి సాధారణ జీవనాన్ని గాడిలో పెట్టాలని స్థానిక ప్రజలు, రైతులు మరియు వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# స్టేట్ సెలెక్షన్స్ లో బంగారు పతకం సాధించి నేషనల్ టీం కి ఎంపికైన ఆధిత్య మౌర్య,

**మియాపూర్ నీలగిరి వార్త**

మియాపూర్ మాధవ నగర్ కాలనీ కి చెందిన మహంకాళి ఆధిత్య మౌర్య, ఏప్రిల్ 12 నుంచి 19వ తేదీ వరకు, గౌహతి, అస్సాంలో జరగబోయే అండర్ -19 యూత్ నేషనల్స్ కి ఎంపికయ్యాడు. సోమవారం హైదరాబాద్ షేక్పేట్ మునిసిపల్ గ్రౌండ్ లో జరిగిన స్టేట్ సెలెక్షన్స్ లో బంగారు పతకం సాధించి నేషనల్ టీం లో స్థానం సంపాదించాడు. జిల్లా సెక్రటరీ బండారి ఎల్లయ్య, ప్రెసిడెంట్ ఉదయ్ కాంత్ అలాగే కోచ్ హరీష్, నాగరాజు తదితరులు ఆధిత్య మౌర్యని అభినందించారు.




# విపంచి ఫౌండేషన్ ఉగాది పురస్కారం అందుకున్న సీనియర్ జర్నలిస్ట్ టి. రమేష్

- ఏనుగు నర్సింహారెడ్డి ఐ ఏ ఎస్ చేతులమీదుగా రవీంద్రభారతి లో ప్రముఖుల చేతుల మీదుగా పురస్కారం
- ఉగాది పురస్కారం తో భాధ్యత మరింత పెరిగింది....
- జర్నలిస్ట్ టి. రమేష్

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

విపంచి ఫౌండేషన్ ఉగాది పురస్కారం ను సీనియర్ జర్నలిస్ట్ టి. రమేష్ సోమవారం రవీంద్రభారతి లో జరిగిన కార్యక్రమం లో ఏనుగు నర్సింహారెడ్డి ఐ ఏ ఎస్ చేతులమీదుగా రవీంద్రభారతి లో ప్రముఖుల సమక్షంలో ఉగాది పురస్కారం అందుకున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా సామాజిక, సాహిత్య, సాంస్కృతిక, విద్యా కార్యక్రమాలలో కృషి చేస్తున్న విపంచి ఫౌండేషన్ ప్రతీ ఏటా ఇచ్చే ప్రతిష్ఠాత్మక పురస్కారానికి సీనియర్ జర్నలిస్ట్ టి. రమేష్ ని విపంచి ఫౌండేషన్ ప్రత్యేక జూరి కమిటీ ఎంపిక చేసింది. పత్రికా రంగంలో టి రమేష్ చేస్తున్న కృషికి గాను ఈ అవార్డును ప్రకటిస్తున్నామని నిర్వాహకులు చెప్పారు. యాదాద్రి జిల్లా ఆత్మకూరు (ఎం ) కు చెందిన రమేష్ భువనగిరి లోని డిగ్రీ చదువుకున్న సమయం నుండే జర్నలిజం పై ఆసక్తి తో పలు పత్రికలో స్థానిక సమస్యల స్పందిస్తూ సుమారు 30 సంవత్సరాలనుండి సాహిత్య పరిశోధక వ్యాసాలతో తెలుగు భాషా సాహిత్యానికి తనవంతు సేవలు అందిస్తున్నాడని అన్నారు. చిన్న వయస్సులోనే సాహితీ



మాగాణంలో చెరగని ముద్రను వేసుకున్నాడని తెలిపారు. జర్నలిస్ట్ టి.రమేష్ నేడు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో జర్నలిస్ట్ గా పనిచేస్తున్నారన్నారు. భవిష్యత్ లో మరిన్ని రచనలు చేసి తెలంగాణకు మరింత ఖ్యాతిని తీసుకురావాలని కాంక్షించారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, విపంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాబోయే ఏప్రిల్ 7 న హిందూ సమ్మేళనం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఈ కార్యక్రమానికి సంబంధించి కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీలో అన్ని కుల సంఘాల నుంచి ఒక్కొక్కరిని ఎన్నుకోవడం జరిగింది. 40 మందితోని ఈ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి ఒక్కరు కూడా ఈ సమ్మేళనానికి అధిక సంఖ్యలో హిందూ బంధువులందరినీ ఏకీకృతం చేయడానికి అందరూ కలిసి కృషి చేయాలని కమిటీ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ కమిటీలు అధ్యక్షులుగా, ఉపాధ్యక్షులుగా, కార్యదర్శులుగా ప్రధాన కార్యదర్శులుగా, కోశాధికారులుగా, యువ విభాగ ప్రముఖులుగా, కార్యవర్గ సభ్యులుగా, ఎన్నుకోవడం జరిగింది.



# అనుమానంతో భార్యను బండరాయితో మోది హత్య

- నిందితుని అరెస్టు రిమాండ్..
- మీడియాకు వివరాలు వెల్లడించిన ఏసీపీ లక్ష్మీనారాయణ..

**నీలగిరి వార్త ప్రతినిధి**

షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఓ దారుణ ఘటన స్థానికంగా కలకలం రేపింది. భార్యపై అనుమానం పెంచుకున్న భర్త, ఆమెను కిరాతకంగా హత్య చేసి, మృతదేహాన్ని బైక్‌పై తరలించి పొలాల్లో పడేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ కేసును పోలీసులు గంటల వ్యవధిలోనే ఛేదించి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను సోమవారం షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఏసీపీ లక్ష్మీనారాయణ మీడియాకు వెల్లడించారు. పోలీసుల వివరాల ప్రకారం, మహబూబ్‌నగర్ జిల్లా వీరన్నపేటకు చెందిన పానుగంటి నర్సింలు (31), అదే గ్రామానికి చెందిన శోభ అలియాస్ శోభారాణి (33) ని నాలుగేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి మూడేళ్ల కుమార్తె మమత ఉంది. శోభకు అంతకుముందు వివాహం ద్వారా ఒక కుమారుడు కూడా ఉన్నాడు. కొంతకాలం సజావుగా సాగిన దాంపత్య జీవితం, నర్సింలు మద్యానికి బానిస కావడంతో గొడవలకు దారితీసింది. వేధింపులు తట్టుకోలేక శోభ తన కుమార్తెతో కలిసి రంగారెడ్డిగూడెంలో తన తల్లి వద్ద ఉంటోంది. భార్య ప్రవర్తనపై అనుమానం పెంచుకున్న నర్సింలు, ఈ నెల 21న "నీ కొడుక్కి సైకిల్ కొనిస్తాను" అంటూ మహబూబ్‌నగర్‌కు రమ్మని మాయమాటలతో శోభను పిలిపించాడు. ఆమె తన కుమార్తెతో కలిసి రాగానే తన గదికి తీసుకెళ్లి, మద్యం సేవించిన అనంతరం మరోసారి గొడవకు దిగాడు. ముందే సిద్ధం చేసుకున్న గ్రానైట్ రాయితో శోభ తలపై బలంగా కొట్టి హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. హత్య అనంతరం రక్తపు మరకలను శుభ్రం చేసి, అర్ధరాత్రి సమయంలో మృతదేహాన్ని మూటకట్టి బైక్ పెట్రోల్ ట్యాంక్‌పై ఉంచి, అదే బైక్‌పై తన మూడేళ్ల కుమార్తెను కూర్చోబెట్టుకుని రంగారెడ్డిగూడెం శివారులోని పొలం గట్టుపై పడేసి పరారైనట్లు విచారణలో తేలింది. మరుసటి రోజు ఉదయం స్థానికుల సమాచారం మేరకు పోలీసులు రంగంలోకి దిగారు. సాంకేతిక ఆధారాలతో నిందితుడి కదలికలను గుర్తించి, సోమవారం ఉదయం లింగంపల్లిలో అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు నేరాన్ని ఒప్పుకున్నట్లు ఏసీపీ తెలిపారు. అతని వద్ద నుంచి సెల్‌ఫోన్, హత్యకు ఉపయోగించిన రాయి, రక్తపు మరకలున్న దుస్తులను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. నిందితుడిని కోర్టులో హాజరుపరచి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన ఇన్‌స్పెక్టర్ కె. సీతారాం, ఎస్ఐలు సుశీల, శ్రీకాంత్, రాజేశ్వర్, శివరెడ్డిలను ఫ్యూచర్ సిటీ కమిషనర్ మరియు షాద్‌నగర్ డీసీపీ అభినందించారు..



# కొత్తూరులో ఘోర ప్రమాదం తప్పిన ఘట్టం

- ట్రాఫిక్ జామ్‌లో దూసుకొచ్చిన లారీ..
కారు నలిగినా ప్రాణాలతో బయటపడిన ముగ్గురు..!
- ఒక్క క్షణం అజాగ్రత్త.. నుజ్జైన కారు, తప్పిన ప్రాణనష్టం!
- హైవేపై మరమ్మతుల ముప్పు.. కొత్తూరులో మరో ప్రమాదం!

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

కొత్తూరు మున్సిపాలిటీ సమీపంలోని ఐఓసీ పెట్రోల్ బంక్ ఎదురుగా సోమవారం ఉదయం 10 గంటలకు రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ట్రాఫిక్‌లో ఆగి ఉన్న లారీ టిప్పర్ వెనక ఆగి ఉన్న కారు అతివేగంతో వచ్చిన మరో లారీ, దాని ముందు ఉన్న కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో లారీ, కారు మధ్య ఇరుక్కుపోయిన కారు పూర్తిగా నుజ్జునుజ్జయింది. కారులో ఉన్న ముగ్గురు యువకులు ప్రమాదంలో చిక్కుకున్నప్పటికీ అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. హైవే రోడ్డుపై మరమ్మతులు కొనసాగుతుండటంతో తరచూ ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయి. అదే కారణంగా ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. ప్రమాదం తర్వాత కొంతసేపు రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోయింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వాహనాలను పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను సాధారణ స్థితికి తీసుకువచ్చారు.



# ఓబీసీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన షాద్‌నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ ల సమక్షంలో పదవి బాధ్యతలు స్వీకరణ తెలంగాణ రాష్ట్ర రాజకీయాలలో కీలక ఘట్టంగా, షాద్‌నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్,ఓబీసీ విభాగం చైర్మన్‌గా తన పదవి బాధ్యతలను అధికారికంగా స్వీకరించారు. ఈ కార్యక్రమం పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన వీర్లపల్లి శంకర్, ఓబీసీ వర్గాల అభివృద్ధి కోసం తాను మరింత కృషి చేస్తానని, సామాజిక న్యాయం సాధనలో ముందుండి పనిచేస్తానని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఓబీసీ సమాజానికి అవకాశాలు పెంపొందించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్, మాట్లాడుతూ, వీర్లపల్లి శంకర్,నాయకత్వంలో ఓబీసీ విభాగం మరింత బలోపేతం అవుతుందని, ఆయనకు ఈ బాధ్యతలు తగినవేనని అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని వీర్లపల్లి శంకర్ కి శుభాకాంక్షలు తెలిపారు.





# నేటి నుండి అక్నాపూర్ లో శ్రీ సీతారామాంజనేయ శివ నందీశ్వర నవగ్రహ దేవస్థాన వారోత్సవాలు

- వారోత్సవాల వివరాలు వెల్లడించిన ఆలయ గౌరవ అధ్యక్షులు
కౌకుంట్ల అరుణ బందయ్య గౌడ్,చైర్మన్ గోపాల్ గౌడ్

**నీల గిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

నవాబ్ పేట్ మండలంలోని అక్నాపూర్ గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ శివ నందీశ్వర నవగ్రహ దేవస్థాన వారోత్సవాలు ఈ నేల 24 నుండి 27వ తేదీ వరకు వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు కౌకుంట్ల అరుణ బందయ్య గౌడ్,చైర్మన్ గోపాల్ గౌడ్ అన్నారు. ఈనెల 27న శుక్రవారం వేద పండితులతో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కళ్యాణం అనంతరం అన్న ప్రసాదం కార్యక్రమం జాతర ఉంటుందని వారు తెలిపారు. పై కార్యక్రమాల్లో భక్తులు,గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృప పాత్రులు కావాలని వారు కోరారు. పై ఉత్సవాలకు వచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు వారు పేర్కొన్నారు.





# అక్నాపూర్ గ్రామంలో బోర్లు వేయించిన గ్రామ సర్పంచ్ అరుణ బంధయ్య గౌడ్

**నీల గిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబుపేట్ మండలం**

మండలంలోని పలు గ్రామాల్లో నీటి ఎద్దడిని నివారించడానికి సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని వేసవి కాలంలో ప్రజల తాగునీటి కష్టాలను తీర్చేందుకు సొంత నిధులతో లేదా పంచాయతీ నిధులతో కొత్త బోరు వేయించారు. సోమవారం నవాబుపేట మండల పరిధిలోని అక్నాపూర్ గ్రామంలో రానున్న వేసవి కాలంను దృష్టిలో ఉంచుకొని గ్రామంలో నీటి సమస్య ఏర్పడకుండా నీటి ఎద్దడిని అధిగమించేందుకు గ్రామ ప్రజల కోసం ప్రభుత్వ సహకారంతో గ్రామ అభివృద్ధి నిధులతో గ్రామ సర్పంచ్ కౌకుంట్ల అరుణ బంధయ్య గౌడ్ బోర్ వేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..గ్రామంలో ప్రజలు నీటి సమస్యతో ఇబ్బందులు పడడం జరగకూడదనే లక్ష్యంతో గ్రామంలో త్రాగునీరు కోసం నూతనంగా బోరు వేయించడం జరిగిందని అన్నారు. గ్రామ ప్రజలకు ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలైన అందరి సహకారంతో అభివృద్ధి సాధ్యం. అందరూ పార్టీలకు అతీతంగా సహకరించండి గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం అని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. గ్రమంలో మంచినీటికోసం బోరు వేయడంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో



సర్పంచ్ అరుణ బంధయ్య గౌడ్, ఉపసర్పంచ్ బేగరి సంజీవులు, వార్డు సభ్యులు యం డి మోహిన్, కావాలి శేఖర్,లక్ష్మి, యాదమ్మ, బేగరి సంతోష,నూతన పాలకవర్గం మాజీ ఉపసర్పంచ్ బంధయ్య,గ్రామస్తులు పెద్దలు వెంకట్ రెడ్డి,రవీందర్ రెడ్డి,మురళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యాచార నిందితుడికి 10 ఏళ్ల జైలు శిక్ష- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐపీఎస్

**నీల గిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

2016 సంవత్సరం లో పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసులో నిందితుడికి కోర్టు పదేళ్ల కారాగార శిక్ష , 12000 రూపాయల విధిస్తూ తీర్పునిచ్చిందని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ ఈ రోజు ఒక ప్రకటనలో తెలిపారు. పరిగి మండలం, బర్కత్‌పల్లి గ్రామానికి చెందిన సుక్కాని అంజయ్య (37) అనే వ్యక్తిపై 2016లో అత్యాచారం , బెదిరింపులకు (ఖ్రాజ సెక్షన్లు 376, 506) సంబంధించి కేసు (జతీ చీశీ: 268/2016) నమోదైంది. ఈ కేసు విచారణ వికారాబాద్‌లోని మొదటి అదనపు జిల్లా సెషన్స్ కోర్టులో కొనసాగింది. పోలీసులు సమర్పించిన పక్కా సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయమూర్తి చౌదరి చంద్ర కిషోర్ గారు, నిందితుడు అంజయ్య దోషిగా నిర్ధారిస్తూ 10 సంవత్సరాల జైలు శిక్ష మరియు 12,000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా చేయడంలో విశేష కృషి చేసిన అధికారులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. నాటి దర్యాప్తు అధికారులు వై. నాగేష్ (అప్పటి పరిగి ాా×), పి. ప్రసాద్ (అప్పటి పరిగి సిఐ ), ప్రస్తుత పరిగి సీఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్.హెచ్.ఓ మోహన్ కృష్ణలను , అలాగే కోర్టులో సమర్థవంతంగా వాదనలు వినిపించిన అడిషనల్ పి.పి. శ్రీమతి మెరాజ్ ఫిర్దౌస్, సి.డి.ఓ జగన్ మోహన్ రెడ్డి, మరియు కోర్టు లైజన్ ఆఫీసర్ ఎస్. నిరంజన్ గౌడ్ ల పనితీరును ఎస్పీ ప్రశంసించారు. మహిళల భద్రత విషయంలో జిల్లా పోలీస్ శాఖ అత్యంత కఠినంగా వ్యవహరిస్తుందని, నేరస్థులు చట్టం నుండి తప్పించుకోలేరని ఈ సందర్భంగా ఎస్పీ హెచ్చరించారు.



# పదవ తరగతి పరీక్షా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన

## - వికారాబాద్ కలెక్టర్ దీపక్ తివారి

**నీల గిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

సోమవారము జిల్లా కేంద్రంలోని పదవ తరగతి పరీక్షల సందర్భంగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ సంఘం లక్ష్మీబాయి గురుకుల పాఠశాలలోని పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా పర్యటించి పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించారు. అనంతరం చీఫ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో విద్యార్థుల హాజరు, డ్యూటీ రిజిస్టర్, ప్రశ్నపత్రాల వివరాలను అడిగి తెలుసు కున్నారు. అదేవిధంగా మెడికల్ సిబ్బంది గురించి ఆరా తీశారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు, సిబ్బంది హాజరు గురించి ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగానే నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? అని ఆరా తీశారు. తప్పనిసరిగా సి.సి కెమెరా రికార్డింగ్ నడుమ ప్రశ్న పత్రాల బండిల్ సీళ్లు తెరవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, ఆరోగ్య కార్యకర్త అందుబాటులో ఉన్నారా పరీక్ష హాల్లోకి సిబ్బంది ఎవరైనా సెల్ ఫోన్లతో వచ్చారా అని కలెక్టర్ పరిశీలన చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని సూచించారు. ఎక్కడ కూడా కాపీయింగ్ కు ఆస్కారం ఉండకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, కాపీయింగ్ కు ఆస్కారం కల్పిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. పరీక్షలు ముగిసేంత వరకు అప్రమత్తతతో పకడ్బందీగా విధులు



నిర్వహించాలని సూచించారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా పూర్తి పారదర్శకంగా, పరీక్షలు నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని

## - జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

**నీల గిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి సమస్యల పరిష్కారం కొరకు వచ్చిన వారి ఫిర్యాదులను పూర్తి స్థాయి లో పరిశీలించి పెండింగ్ ఉంచకుండా సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 135 పిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులను పూర్తి స్థాయి లో పరిశీలించి పెండింగ్ ఉంచకుండా సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు పరిష్కరించడం అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు .ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును అధికారులు జాగ్రత్తగా చదివి, అందులో పేర్కొన్న సమస్యలను పూర్తిగా అర్థం చేసుకుని, అవసరమైన విచారణ జరిపి సరైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా నిర్ణీత కాలంలో పరిష్కరించి స్పష్టమైన నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ సంద ర్భంగా వివిధ శాఖ ల వారిగా డి పి ఓ ,పంచాయతీ రాజ్, గృహ నిర్మాణము డీఆర్‌డీఏ, ప్రణాళిక శాఖ, భూ సేకరణ విభాగాలకు చెందిన అధికారుల వద్ద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై వివరణ ఇవ్వాలని కోరారు. వారంలోపు అన్ని పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించి, గత వారం అందిన దరఖాస్తుల సంఖ్య, పరిష్కరించినవి, ఇంకా పెండింగ్‌లో ఉన్నవి వంటి వివరాలతో కూడిన సమగ్ర నివేదికను స్పష్టమైన నమూనాలో సమర్పించాలని అధికారులకు ఆదేశించారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై



అధికారులతో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ, మండల, మున్సిపాలిటీ, జిల్లా స్థాయిలో రోజువారీ షెడ్యూల్ ప్రకారం ప్రజలు,.ప్రజా ప్రతినిధులునిర్వహించిన కార్యక్రమాలను తప్పని సరిగా ఫోటోలు పంపించాలని సూచించారు. ప్రతి రోజూ చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలు , వివరాలను కార్యక్రమం అనంతరం జిల్లా అధికారుల వాట్సాప్ గ్రూపులో అప్లోడ్ చేయాలని, ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అదనపు కలెక్టర్ రెవెన్యూ రాజేశ్వరి ,జడ్.పి సి ఇ ఓ సుధీర్, డి ఆర్ ఓ మంగీ లాల్, ఆర్ డి ఓ వాసు చంద్ర, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వనస్థలిపురం రెయిన్ బో ది గ్లోబల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

**ఎల్బీనగర్ నీలగిరి వార్త (మార్చి 23):**

వనస్థలిపురం డివిజన్ పరిధి పద్మావతి కాలనీలోని రెయిన్ బో ది గ్లోబల్ స్కూల్ ప్రాంగణంలో 'రెయిన్ బో రిథమ్స్' పేరిట పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఆదివారం సాయంత్రం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా రెయిన్ బో గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ఎం.ఎం.షరీఫ్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ జెబా షరీఫ్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ ఎం.ఎం. షరీఫ్ మాట్లాడుతూ. .కేవలం మార్కులే ముఖ్యం కాదు, విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందిం చడమే మా లక్ష్యం అని తెలిపారు. ప్రపంచ స్థాయి విద్యను స్థానిక విద్యార్థులకు అందించడమే రెయిన్ బో స్కూల్ ఆశయం అని పేర్కొన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలను ఉన్నతంగా ఉంచుకోవాలి మరియు వాటి సాధన కోసం నిరంతరం శ్రమించాలన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. స్కూల్ అభివృద్ధి కోసం యాజమాన్యం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని, నాణ్యమైన విద్య అందించడమే తమ సంకల్పమని చైర్మన్ తెలిపారు. విద్యార్థులు ప్రతిభతో పాటు సామాజిక బాధ్యత కలిగిన పౌరులుగా ఎదగాలని ఆయన ఆకాంక్షిం చారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం రెయిన్ బో ది గ్లోబల్ స్కూల్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన




తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు చైర్మన్ ఎం.ఎం. షరీఫ్, మేనేజింగ్ డైరెక్టర్ జెబా షరీఫ్ చేతుల మీదుగా సర్టిఫికెట్స్ అందజేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ వార్షిక నివేదికను చదివి వినిపిస్తూ, గడిచిన విద్యా సంవత్సరంలో పాఠశాల సాధించిన విజయాలను, విద్యార్థుల అకాడమిక్ పురోగతిని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల టీచర్లు, సిబ్బంది, విద్యార్థులు మరియు పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఓబీసీ సెల్ కన్వీనర్ గా జూలూరు ధనలక్ష్మి నియామకం

- చైర్మన్ గా ఈర్లపల్లి శంకర్ కు శుభాకాంక్షలు తెలియజేసిన జూలూరు ధనలక్ష్మి

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మండలంలోని తాటి కోలు గ్రామానికి చెందిన జూలూరు ధనలక్ష్మి ఓబీసీ సెల్ కన్వీనర్ గా నియామకం జరిగిందని టీపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు.గాంధీ భవన్ లో ఓబీసీ సెల్ చైర్మన్గా ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా దేవరకొండ మండలంలోని తాటి కోలు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కన్వినర్లుగా జూలూరు ధనలక్ష్మి నీ కన్వీనర్ గా నియామకం చేయడం జరిగిందని టిపిసిసి అధ్యక్షులు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ తనపై నమ్మకంతో కన్వీనర్ గా నియామకం చేయడం తన బాధ్యతలను సైతం పార్టీకి అనుగుణంగా పనిచేస్తానని తెలిపారు కేతురి వెంకటేష్ బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గారు హాజరై, నూతన బాధ్యతలు స్వీకరించిన నాయ కులకు శుభాకాంక్షలు తెలియ జేశారు. పార్టీ బలోపేతంలో ఓబీసీ సెల్ కీలక పాత్ర పోషించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకాటి శ్రీహరి, విప్ లు అది శ్రీనివాస్, బీర్ల అయిలయ్యా, మాజీ ఓబీసీ సెల్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ,ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# సిల్వర్ జూబ్లీ క్లబ్ సర్వసభ్య సమావేశం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని సిల్వర్ జూబ్లీ క్లబ్ సర్వసభ్య సమావేశం సోమవారం అధ్యక్షులు డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి అధ్యక్షతన క్లబ్లో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సర్వసభ్య సమావేశంలో భవిష్యత్తు కార్యాచరణ సభ్యుల సలహాలు సూచనలు స్వీకరించి ముందుకు వెళ్తామని తెలిపారు ఇటీవల నూతనంగా దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ గా నియమితులైన పున్న శైలజ వెంకటేశ్వర్లను వైస్ చైర్మన్ జువేరా తబుస్సు నజీర్ అహ్మద్ , లను శాలువతో ఘనంగా సన్మానించారు . ఇటీవల మృతి చెందిన అలీముద్దీన్ మృతికి సంతాపకంగా ఒక నిమిషం మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి ,ఉపాధ్యక్షులు నాయిని మాధవరెడ్డి, ప్రధాన కార్యదర్శి పగిడిమర్రి సత్యమూర్తి, కోశాధికారి విజయేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి ఆలంశ, కార్యవర్గ సభ్యులు నీల హరిబాబు,దేప శైలేందర్ రెడ్డి, దస్తగిరి , నక్క వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి ప్రాధాన్యతనిస్తూ కీలక నిర్ణయాలు తీసుకున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదములు

- దేవరకొండ నియోజకవర్గ నాయకులు రామావత్ సేవ నాయక్.

**నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:**

ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టడం, డిప్లమా మరియు ఐటీఐ విద్యార్థులకు ప్రతినెల రూ.2000 స్కాలర్షిప్ ప్రకటించడం వంటి నిర్ణయాలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో దోహదపడ తాయని దేవరకొండ నియోజకవర్గ నాయ కులు గుర్రపు తండ సర్పంచ్ రామావత్ సేవ నాయక్ అన్నారు. ప్రముఖ విద్యాసంస్థ అయిన ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధికి రూ.1000 కోట్లు కేటాయించడం విద్యా మౌలిక వసతుల మెరుగుదలకు దోహదం చేస్తుందని తెలిపారు.ఇంకా, యువత అభివృద్ధి కోసం 'రాజీవ్ యువ వికాసం' పథకానికి రూ.6000 కోట్లు కేటాయించడం యువతకు ఉపాధి అవకాశాలను పెంచే దిశగా కీలక అడుగని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు, యువత సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయం అని, ఇలాంటి ప్రజా హిత నిర్ణయాలు కొనసాగించాలని వారు కోరారు. దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ నాయకత్వంలో త్వరలోనే దేవరకొండ కు ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు ప్రారంభం అవుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో చీూఖ× నాయకులు గుండాల రాజేష్ యాదవ్, బాణవాత్ అఖిల్, కుంచాల నాగేంద్ర, అంబోతు అమర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.




# నీటిని పొదుపుగా వాడుకోవాలి

- మోడల్ విలేజ్ గా తీర్చిదిద్దుతా
- మైనంపల్లి సర్పంచ్ కోర్ర రామ్ సింగ్ నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం వితోదికంగా కృషి చేస్తూ విద్య వైద్యం ఆరోగ్యంతో పాటు గ్రామాలను అన్ని రంగాలలో ముందంజలో ఉంచడం కోసం ప్రభుత్వం పూర్తి చేస్తుందని మైనంపల్లి సర్పంచ్ కోర్ర రామ్ సింగ్ నాయక్ అన్నారు. వేసవికాలంలో సోమవారం ఏర్పాటు చేసిన గ్రామసభలో మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలు నీటిని పొదుపు గా వాడుకోవాలని ఆయన తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని అన్నారు. ఈసమావేశంలో ఉప సర్పంచ్ లాలు.పంచాయతీ కార్యదర్శి అంబేద్కర్. వార్డు సభ్యులు కొర్ర లక్ష్మి ప్రశాంత్. కొర్ర సునీత బద్దు.పులిజలా సంతోష వెంకట్.కొర్ర కిషన్. ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి. అంగన్వాడీ టీచర్ బుజ్జి. కలమ్మ. ఏఎన్ఎం విజయ. ఆశ కార్యకర్త ధనమ్మ. అలివేలు. తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులు చిన్నతనము నుండే ఆధ్యాత్మిక చింతన కలిగివుండాలి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

విద్యార్థులు చిన్న తనం నుండే ఆధ్యాత్మిక భావనలు అలవర్చుకోవాలని శ్రీ వేదాంత భజన మందిరం అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజారులో గల శ్రీ వేదాంత భజన మందిరంలో శ్రీ సీతారామచంద్రస్వామి నవరాత్రి ఉత్సవాలు 74వ వార్షికోత్సవం వేడుకల్లో భాగంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు రామాయణం పై ఆధ్యాత్మిక క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరములుగా విద్యార్థిని విద్యార్థులకు ఆధ్యాత్మిక ను పెంపొందించుట కు నాగవెల్లి ప్రభాకర్ ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణము లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు రామాయణంపై క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ క్విజ్ పోటీలను నాగవెల్లి ప్రభాకర్ నిర్వహించగా ప్రధమ బహుమతి ఎస్-ఎల్ఎస్ పాఠశాల విద్యార్థులు, ద్వితీయ తృతీయ బహుమతులను విద్యా భారతి, కె ఎస్ రెడ్డి హై స్కూల్, ప్రత్యేక బహుమతిని మారుతి విద్యానికేతన్ విద్యార్థులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నకరికంటి రాజశేఖర్ , కోశాధికారి సోమ అశోక్ గౌరవ అతిథిగా ఉత్తమ ఉపాధ్యాయులు గుండా రమేష్, ఆలయ ప్రధాన అర్చకులు దరురీ సింగరాచార్యులు, , వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. శ్రీ అయ్యప్ప దేవాలయ అధ్యక్షులు బెలిదే శ్రీనివాసులు విజేతలైన విద్యార్థులకు నగదు బహుమతి, ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సోమా సుమన్, షీలా శంకర్ , ఓరుగంటి శేఖర్, కక్కిరేణి విజయ్, అంతటి దినేష్, బిక్కు మల్ల కృష్ణ ప్రేమలత, హైమావతి ,శోభారాణి తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ సిలిండర్లపై సివిల్ సప్లై అధికారుల దాడులు

## 27 సిలిండర్లు పట్టివేత గోదాం కు తరలింపు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణములోని, చికెన్ సెంటర్లు, హోటల్స్ మరియు బేకరీలలో డోమెస్టిక్ సిలిండర్స్ అక్రమముగా వినియోగిస్తున్నవారిపై సివిల్ సప్లయ్ ఎన్ఫోర్మేట్స్ టీం దాడులు నిర్వహించి వారి నుండి 27 సిలిండర్లలో (3 ఫుల్ , 24 కాళీ సిలిండర్లను హెచ్పి గ్యాస్ లలో గోదాములో భద్రత నిమిత్తము అప్పగించనైనది ఇట్టి తనిఖీలో ఈ దాడులలో పాల్గొన్న సివిల్ సప్లయ్స్ అధికారులు, బోడిగే అంజయ్య ఓ ఎస్ డి,ఈ టి సి టీం వన్ , ఎండి, కమాల్ పాషా ఈ టి సి టీం వన్ , డిప్యూటీ తాసిల్దార్స్ సివిల్ సప్లయ్స్ . ఎస్ డి, ముబీన్, డిటిసిఎస్ ఏ, దీపక్, ఏ, సైదులు, కుమార్ రెడ్డి, టాస్ఫోర్స్ సిబ్బంది సైదులు దేవరకొండ సీఐ వెంకట్ రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# పారిశుధ్య కార్మికునికి సన్మానం

**డిండి దేవరకొండ నీలగిరి వార్త**

ఎర్రారం గ్రామ పంచాయతీ పరిధిలోని కామదేను గౌరారం గ్రామ పారిశుధ్య కార్మికుడు కొండ్రపల్లి సైదులు నిత్యం గ్రామంలో ప్రజల అవసరాల కనుగుణంగా పారిశుధ్యం పనులు సక్రమంగా చేస్తూ, మంచి నీటి ట్యాంక్, సీసీ రోడ్లను నిత్యం పరిశుభ్రంగా ఉంచుతూ గ్రామ పరిసరాలను పారిశుధ్య పనులు చేస్తూ ఉత్తమ పారిశుధ్య కార్మికుడిగా సేవలందిస్తున్నందుకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆ గ్రామ వార్డు సభ్యులు, జర్నలిస్ట్ దర్శనం విష్ణు సోమవారం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నెపాక లాలయ్య,బంగారి సాయిలు,పట్ల చెన్నకేశవులు, శంకర్,నిరంజన్, జోగు ఆంజనేయులు, ముదిగొండ వెంకట్,పట్ల వెంకటరమణ,ఏద్పుల శివ,వేణు, సిద్ధు, కిరణ్, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తుందని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రం మున్సిపాలిటీ కార్యాలయంలో రాయిని గూడెం వార్డు కు చెందిన 25 పొదుపు సంఘాలు ఎల్గూరి వినోదను అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల పెంపు దిశగా కట్టుబడి ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న వడ్డీలేని రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఎన్నికైన వారిని శాలువాలతో సత్కరించి బోకే అందజేశారు. పొదుపు సంఘాల సెక్రటరీ గా నల్లమేరు జ్యోతి, కోశాధికారి గా నెమల్ల సునీత ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ ఎల్గూరి ఇందిర వీరయ్య , రేపాల వనిత, , గుర్రం రేణుక, జంగిలి యశోద, వనజ, కొప్పుల రజిత, కొప్పుల రేణుక, యశోద, మన్నెమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని బిజెపి నాయకులు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చలమల నరసింహ అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టడానికి సిద్ధమవుతున్న బిజెపి నాయకులను, కార్యకర్తలను పోలీసులు ఉదయమే వారి ఇంటికి వెళ్లి ముందస్తు అరెస్టులు చేసి స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ హామీలను అనేకం ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్టులతో తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవాలని ప్రభుత్వం చూస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. లేనిపక్షంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎల్గూరి రామ్మూర్తి, ఆకారపు పరిపూర్ణ చారి, ధనుంజయ గౌడ్, దోసకాయల ఫణి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



# వారంలో రాజేష్ మృతి కేసు కొలిక్కి... డీఎస్పీ రవి

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 23**

మునగాల:సంచలనం సృష్టించిన కర్ల రాజేష్ మృతి కేసులో దర్యాప్తు సాగుతోంది. ఈ కేసు విచారణలో భాగంగా నల్గొండ డీఎస్పీ రవి సోమవారం కోదాడ పట్టణానికి విచ్చేసి కీలక వివరాలను సేకరించారు. రాజేష్ మృతికి సంబంధించిన హైకర్డ్ ఇంజెక్షన్‌ను రాజేష్ తల్లి లలితమ్మ నుంచి స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం కేసు విచారణ దశలో ఉందని, మరో నాలుగైదు రోజుల్లో దర్యాప్తు పూర్తి చేసి పీపీ (స్రా) అభిప్రాయం తీసుకున్న అనంతరం కేసును ఫైనలైజ్ చేస్తామని డీఎస్పీ స్పష్టం చేశారు.



# రోడ్డు ప్రమాద విద్యార్థికి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ 20,000 ఆర్థిక సహాయం

## - ఆరోగ్యంగా తిరిగి రావాలని కోరుకున్న కరస్పాండెంట్ సి. రాజ్ కుమార్ రెడ్డి పాఠశాల

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని హనుమాన్ నగర్ కు చెందిన శ్రీనివాసచారి అనే విద్యార్థి ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలైన హైదరాబాదులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయమై తల్లిదండ్రులు దేవరకొండ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ రాజ్ కుమార్ రెడ్డిని సంప్రదించగా విద్యార్థులు నుండి సేకరించిన 20వేల నగదు సోమవారం కుటుంబ సభ్యులకు పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో అందించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి ఆరోగ్యంగా తిరిగి రావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నవీన్ గౌడ్ , రావిరాల మహేందర్, నారమోని గీతా జంగయ్య , ముసిని అంజన్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.



# ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే

## - రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**దేవరకొండ నీలగిరి వార్త**


రైతులను రాజులను చేయడం కోసం తెలంగాణ లోని కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయాన్ని అందించడం పట్ల దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలియజేశారు.తెలంగాణ రాష్ట్రంలో రైతు భరోసా పథకం కింద రైతులకు పెట్టుబడి సాయం ( ఆర్థిక సహాయం) అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం నిధులు విడుదల చేసిన సందర్భంగా నేడు హైదరాబాద్ లోని అసెంబ్లీ ముఖ్యమంత్రి కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎ. రేవంత్ రెడ్డి ని సహచర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్.



# కుల గణన లేకుండా బీసీలకు న్యాయంజరగడం అసాధ్యం

## - కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలపై తోకల సైదులు ఘాటు విమర్శలు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 23**



మునగాల:తెలంగాణలో జరగబోయే జనగణనలో కుల గణనను తప్పనిసరిగా నిర్వహించాలని,లేకపోతే బీసీ వర్గాలపై జరుగుతున్న చారిత్రక అన్యాయం కొనసాగుతూనే ఉంటుందని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల సైదులు ముదిరాజ్ తీవ్రంగా హెచ్చరించారు.ఆయన మాట్లాడుతూ, "1931 తర్వాత కుల గణనను ఉద్దేశపూర్వకంగా పక్కన పెట్టడం వల్లే బీసీల అసలు జనాభా గణాంకాలు బయటకు రాలేదు. ఇది కేవలం పరిపాలనా లోపం కాదుబీసీలను రాజకీయంగా, సామాజికంగా అణచివేసే కుట్ర" అని తీవ్ర ఆరోపణలు చేశారు."దేశంలో భారీ శాతంలో ఉన్న బీసీలకు వారి జనాభా నిష్పత్తికి సరిపడ రిజర్వేషన్లు, నిధులు, అవకాశాలు ఇవ్వకుండా ప్రభుత్వాలు అన్యాయం చేస్తున్నాయి. అంచనా గణాంకాల పేరుతో బీసీల హక్కులను దోచుకుంటున్నారు" అని మండిపడ్డారు.ఇంకా ఆయన పేర్కొంటూ, "ఉపకులాల తీవ్ర వెనుకబాటు ప్రభుత్వాలకు తెలిసినా, అధికారిక డేటా లేకపోవడం అనే నెపంతో చర్యలు తీసుకోవడం లేదు. ఇది పూర్తిగా నిర్లక్ష్యం కాదుఇది స్పష్టమైన వివక్ష" అని విమర్శించారు."కుల గణన లేకుండా సామాజిక న్యాయం అసాధ్యం. బీసీలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయ ప్రాతినిధ్యం అన్నీ వారి నిజమైన జనాభా ప్రాతిపదికన కల్పించాల్సిందే. ఇక మౌనం వహించే పరిస్థితి లేదు" అని స్పష్టం చేశారు.దేశవ్యాప్తంగా కుల గణనపై పెరుగుతున్న డిమాండ్లను దృష్టిలో ఉంచుకుని, కేంద్ర ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని, లేనిపక్షంలో దేశవ్యాప్తంగా భారీ ఉద్యమాలకు సిద్ధమవుతామని ఆయన హెచ్చరించారు.బీసీ సంఘాలు, యువత, విద్యార్థులు ఐక్యంగా పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిస్తూ, "ఇది కేవలం గణాంకాల కోసం పోరాటం కాదుఇది బీసీల గౌరవం, హక్కుల కోసం సాగుతున్న ఉద్యమం" అని తోకల సైదులు ముదిరాజ్ స్పష్టం చేశారు.

# తెలంగాణ పబ్లిక్ స్కూల్లో చండూరులో ఏర్పాటు చేయాలి

## - బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు

**చండూరు, నీలగిరి వార్తా ప్రతినిధి, మార్చి 23 :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ విద్యాసంవత్సరం నుండి ఆధునిక వసతులతో ప్రారంభించబోయే తెలంగాణ పబ్లిక్ స్కూల్ (టి పి ఎస్ )ను చండూర్ లో ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం చండూరు మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడారు.ఈ బడులు ప్రీ-ప్రైమరీ నుండి 8వ తరగతి వరకు ప్రారంభమై, అనంతరం 9-12 తరగతులకు విస్తరిస్తాయని ఈ పాఠశాలల్లో ౹ఞా× బోధన, ఉచిత అల్పాహారం మరియు పూర్తి స్టూడెంట్ కిట్లు అందిస్తారని అన్నారు. మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు అన్ని అర్హతలు ఉన్నాయని, చండూర్ హైస్కూల్ ని ఆధునికీకరించి టి పి యస్ గా ఏర్పాటు చేయాలన్నారు. నియోజకవర్గ పరిధిలోని మునుగోడు లో ఇంటిగ్రేటెడ్ స్కూల్, మర్రిగూడ నాంపల్లి లో మోడల్ స్కూల్, నారాయణపురం సర్వేల్ లో గురుకులం ఉన్నాయని, కేవలం చండూరు ప్రభుత్వవిద్యా పరంగా వెనుకబడి ఉన్నదని, కనీసం దీనినైనా ఇక్కడ ప్రారంభించాలని కోరారు.వీటి లక్ష్యం ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడం, ఈ పథకం కోసం రాష్ట్ర బడ్జెట్లో రూ. 500 కోట్లు కేటాయించారని, కేజీ టూ పీజీ (కిండర్ గార్టెన్ నుండి పోస్ట్ గ్రాడ్యుయేషన్) వరకు విద్యను అందించాలనేది ప్రధాన సంకల్పం కాబట్టి భారతీయ జనతా పార్టీ మున్సిపల్, మండల కమిటీల ఆధ్వర్యంలో టి పి యస్ కోసం కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు భూతరాజు శ్రీహరి, బిజెపి జిల్లా నాయకులు అన్నెపర్తి యాదగిరి, వరికుప్పల గిరి, పార్టీ ప్రధాన కార్యదర్శులు ఆవుల అశోక్ యాదవ్, సోమ శంకర్, మండల ఉపాధ్యక్షులు జెట్టి యాదయ్య, మండల కార్యదర్శి దాసరి శంకర్, మున్సిపల్ నాయకులు మన్నెం ప్రవీణ్, దోటి శివ, భూతరాజు వేణు, మోర్చా అధ్యక్షులు పులిజాల రవీందర్, దోటి నరేష్, బూత్ అధ్యక్షులు నిమ్మల వెంకన్న, నాయకులు జక్కలి సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# రాజేష్ కేసు విచారణలో నత్తనడక...

## - మంద కృష్ణ మాదిగ ధ్వజం.....
## - బాధ్యులను కాపాడే ప్రయత్నం వద్దు..
## - రాజేష్ మృతిపై మంద కృష్ణ ఫైర్......

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 23**

మునగాల:కర్ల రాజేష్ లాకప్ డెత్ కేసు విచారణలో పోలీసుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ విమర్శించారు. సోమవారం కోదాడలో ఆయన మాట్లాడుతూ విచారణ ప్రారంభించి మూడు నెలలు కావస్తున్నా ఇంకా పూర్తి కాకపోవడం వెనుక పోలీసులను కాపాడే కుట్ర దాగి ఉందని ఆరోపించారు. ఈ కేసులో ప్రధాన బాధ్యులైన చిలుకూరు ఎస్ఐ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద, శాఖపరమైన, చట్టపరమైన చర్యలు తక్షణమే తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఎస్సీ, ఎస్టీ చట్టం ప్రకారం ఫిర్యాదు అందిన వెంటనే ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేయాల్సి ఉన్నా, అప్పటి డీఎస్పీ, ప్రస్తుత డిఎస్పి, మరియు ఎస్పీ నిర్లక్ష్యం వహించారని మండిపడ్డారు. డీజీపీ శివధర్ రెడ్డి స్థాయికి ఫిర్యాదు వెళ్లే వరకు కేసు నమోదు కాకపోవడం శోచనీయమన్నారు. ఎస్సీ ఎస్టీ చట్టం సెక్షన్ 4 ప్రకారం వీరిపై కేసు నమోదు చేయాలన్నారు నాడు అడ్డగూడూరులో జరిగిన మరియమ్మ లాకప్ డెత్ జరిగినప్పుడు అప్పటి ప్రభుత్వం వేగంగా స్పందించిందని, నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం నాలుగు నెలలు అయినప్పటికీ స్పందించకపోవడం దారుణమన్నారు. ఒక బీసీ సీఐని సస్పెండ్ చేసి, అగ్రవర్ణానికి చెందిన ఎస్ఐని కాపాడుతున్నారని ఆరోపించారు. త్వరలోనే అదనపు డీజీపీ మహేష్ భగవత్ మరియు ముఖ్యమంత్రిని కలిసి ఈకేసులో న్యాయం జరిగేలా పోరాడుతామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.విచారణాధికారిగా ఉన్న డీఎస్పీ రవి ఈరోజు ఇచ్చిన హామీ మేరకు మూడు, నాలుగు రోజుల్లో విచారణ పూర్తి చేసి నివేదిక సమర్పించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్య క్రమంలో ఏపూరి రాజు మాదిగ ఎమ్మార్పీ ఎస్ సూర్యాపేట జిల్లా కన్వీనర్, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ కోదాడ మండల అధ్యక్షులు పిడమర్తి చిన్న వెంకట్రావు మాదిగ, ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు కుడుముల శ్రీను,లంజపల్లి శ్రీను, కొండపల్లి సూర్య ప్రకాష్ , ఆకారపు కొండలు, ములుగూరి సైదులు, బోర్ర సునీల్ , పిడమర్తి పెద్ద వెంకట్రావు పందింటి నవీన్, పంది శీను, మంద నాగరాజు, మేళ్లచెరువు సురేష్ , కర్ల శివ, కర్ల ప్రేమ్,కర్ల కమల్, తదితరులుపాల్గొన్నారు.




# ముప్పరాజు గాంధీ మృతి తీరని లోటు..

## ఆదర్శప్రాయుడు ముప్పరాజు గాంధీ.. కోదాడ మున్సిపల్ చైర్మన్ చైర్మన్ ఎర్నేని కుసుమవెంకటరత్నం బాబు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 23**

మునగాల:నందమూరి కుటుంబానికి, తెలుగుదేశం పార్టీకి, బాలకృష్ణ వీరాభిమాని అయిన ముప్పరాజు గాంధీ మరణం కోదాడలోని అన్ని వర్గాల ప్రజలకు తీరని లోటని పలువురు ప్రముఖులు అన్నారు. సోమవారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన గాంధీ సంతాప సభలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, అన్ని పార్టీల నాయకులు, ప్రముఖులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎన్టీఆర్ కుటుంబంపై ఆయనకు ఉన్న అపారమైన ప్రేమతో స్వచ్ఛందంగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేసుకున్నారు. తెలుగుదేశం పార్టీలోను క్రియాశీలకంగా ఉండి పార్టీ బలోపేతానికి ఆయన శక్తివంచన లేకుండా కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగా రావు, ముత్తినేని సైదేశ్వరరావు,తొండపు జగన్మోహన్ రావు, తొండపు సతీష్, మందలపు శేషు, కుటుంబ సభ్యులు మాలిని లక్ష్మీప్రసన్న వెంకటరామయ్య, ఉప్పగండ్ల శ్రీనివాస్, వంశీ, లైటింగ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# పెన్షనర్ల సమస్యల సాధనకై నిరంతరం కృషి చేస్తా....

## - రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య





**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 23**

మునగాల:విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా ఎన్నికైన రావెళ్ల సీతారామయ్యకు కోదాడ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా అభినందన సభ నిర్వహించారు. యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో ముఖ్య అతిథిగా డాక్టర్ జాస్తి సుబ్బారావు పాల్గొని మాట్లాడారు. సీతారామయ్య కేవలం నాయకుడిగానే కాకుండా, పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వానికి, సంఘానికి మధ్య సమన్వయకర్తగా, ఒక గొప్ప రూపశిల్పిగా కృషి చేస్తున్నారని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం సీతారామయ్య మాట్లాడుతూ పెన్షనర్ల శ్రేయస్సు కోసం వారి హక్కుల సాధనకు తన శక్తి మేరకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.తనపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహిస్తానని అన్నారు.ఈ సందర్భంగా సీతారామయ్య దంపతులను జిల్లా మరియు వివిధ మండలాల శాఖల ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు,జిల్లా కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి, కోదాడ యూనిట్ కార్యదర్శి రఘువర ప్రసాద్, ఆర్థిక కార్యదర్శి తమ్మన బోయిన వీరబాబు, అసోసియేట్ అధ్యక్షులు వి జానయ్య, ఉపాధ్యక్షులు యస్దాని, భ్రమరాంబ, సంయుక్త కార్యదర్శి భూపాల్ రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి హాజీ నాయక్, బాలేమియా,నీరజ, మణిరాం, శంబయ్య, తిరపమ్మ, పొనగండ్ల చిన వీరారెడ్డి అన్ని మండలాల అధ్యక్ష,కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్బా..? ప్రయివేటు క్లబ్బా..?

- అక్రమ వసూళ్లు లెక్కలపై అనుమానాలు
తాళాలు కొద్దిమందికే.. ఇతర జర్నలిస్టులకు ప్రవేశం నిరాకరణ
- కలెక్టర్ తక్షణ విచారణ చేయాలి
- టిడబ్ల్యూజెఎఫ్ (హెచ్-2843) డిమాండ్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, మార్చి 23:**

ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో జరుగుతున్న వ్యవహారాలు తీవ్ర వివాదాస్పదంగా మారాయి. జర్నలిస్టుల ఉమ్మడి వేదికగా ఉండాల్సిన ప్రెస్ క్లబ్‌ను కొందరు వ్యక్తులు తమ ఆధీనంలోకి తీసుకుని 'ప్రైవేట్ క్లబ్'లా నడుపుతున్నారని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్-2843) జిల్లా కమిటీ తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు టి. సంతోష్ చక్రవర్తి, ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణలు లోకల్ బాడీస్ కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. సభ్యత్వాల పేరుతో రూ.1000 నుంచి రూ.3000 వరకు ఎటువంటి నిబంధనలు, రశీదులు లేకుండా అక్రమంగా వసూళ్లు చేస్తున్నారని నేతలు ఆరోపించారు. ఈ నిధులపై ఎటువంటి లెక్కలు, ఖాతాలు వెల్లడించకపోవడం అనుమానాస్పదమని పేర్కొన్నారు. ఇప్పటివరకు క్లబ్ నిధులపై ఆడిట్ నిర్వహించలేదని, లెక్కలు అడిగితే బెదిరింపులకు దిగుతున్నారని విమర్శించారు. ప్రెస్ క్లబ్ తాళాలు కూడా కొద్దిమంది వ్యక్తుల వద్దే ఉండటం, ఇతర జర్నలిస్టులకు ప్రవేశం నిరాకరించడం, వాట్సాప్ గ్రూపుల్లో ఇతర యూనియన్ ప్రతినిధులకు అడ్మిన్ హక్కులు ఇవ్వకుండా అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని టిడబ్ల్యూజెఎఫ్ నేతలు తెలిపారు. ఇటీవలి కాలంలో జర్నలిస్టులను అడ్డుకోవడం, బెదిరించడం వంటి ఘటనలు చోటుచేసుకోవడం ప్రెస్ స్వేచ్ఛపై నేరుగా దాడి అని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ తక్షణం జోక్యం చేసుకుని ప్రెస్



క్లబ్‌లో జరుగుతున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని, అక్రమ వసూళ్లపై ఆడిట్ నిర్వహించి లెక్కలు బహిర్గతం చేయాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ సమాన హక్కులు కల్పించాలని టిడబ్ల్యూజెఎఫ్ (హెచ్-2843) నేతలు డిమాండ్ చేశారు. లేకపోతే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరకోశాధికా ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి అర్వపల్లి నగేష్, నగర అధ్యక్షులు గెంటేల కుమార్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్, నాగకృష్ణ, శ్రీధర్, వెలిగొండ వెంకట్, రవి, మొగిలి నాగేశ్వర రావు, ఎం.ఎస్. చిన్ని, మామిడాల వీరబాబు, తానంగి భిక్షం, పాగ యోనా, తిరుపతి కొండలరావు, పి.శ్రీను, సవల బాలరాజు, నీరుడు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# రామదాసు మందిరంలో శ్రీరామనవమి వేడుకలు

## ప్రారంభం అంగరంగ వైభవంగా కళ్యాణం వేడుకలు

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో భద్రాచలం దేవస్థానం నిర్మాత. పరమ భక్త గ్రేసరుడు కంచర్ల గోపన్న (భక్తరామదాసు జన్మస్థలం) లో సోమవారం శ్రీరామనవమి వేడుకలు ప్రారంభించారు. భద్రాచలం దేవస్థానం తరహా లోని కళ్యాణం పనులు చేపట్టారు. స్థానిక రామదాసు ధ్యాన మందిరంలో వసంతరాత్రుల సందర్భంగా శ్రీరామనవమి వేడుకలను అంగరంగ వైభవంగా చేపట్టారు. స్థానిక మహిళలు తొలుత మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పసుపు ను దంచి.. ముత్యాల తలంబ్రాలను కలిపారు. కళ్యాణం కు అవసరమైన సాంప్రదాయ పనులను మహిళలలు అత్యంత భక్తి శ్రద్దలతో పూర్తి చేశారు. సామాజిక కార్యకర్త, తెలుగు బుక్ రికార్డు గ్రహీత గండికోట వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో రామటానిని కీర్తనల భజన కార్యక్రమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, భక్తులు పెంద్యాల శ్రీమతి, అక్కేపల్లి ఉషా, లక్ష్మి, రాయపూడి ఉషా, మల్లికాంబా, పూజారి సౌమిత్రి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# 8వ రోజుకు ఇండ్ల స్థలాల పోరాటం

- ప్రధాన సమస్యను పట్టించుకోని యూనియన్ నాయకులు
- యూనియన్ల కతీతంగా జర్నలిస్టులు పోరాటానికి సిద్ధం కావాలి

**ఖమ్మం, నీలగిరి వార్త, మార్చి 23 :**

జిల్లా మంత్రులు జర్నలిస్టులకు ఇచ్చిన హామీ మేరకు గత ప్రభుత్వం ఇచ్చిన 23.02 ఎకరాల భూమిని ఇళ్ల స్థలాలుగా అప్పగించాలని ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సీనియర్ జర్నలిస్ట్ కొరకొప్పుల రాంబాబు రిలే నిరాహార దీక్ష సోమవారం నాటికి 8వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా కొరకొప్పుల రాంబాబు మాట్లాడుతూ... జర్నలిస్టులందరూ తమ కుటుంబ సభ్యులుగా భావించే జర్నలిస్టు సంఘాలు ప్రభుత్వాలు ఇచ్చిన హామీని అమలు చేసుకునేందుకు ముందుకు రాకపోగా అందరి ఇళ్ల స్థలాల కై పోరాటం చేస్తున్న వారికి మద్దతు తెలపకపోవడం చాలా బాధాకరమన్నారు. పోరాటం చేయకుండా ఇళ్ల స్థలాలు రావని గత రెండున్నర దశాబ్దాల కాలంగా అర్హులైన జర్నలిస్టులందరికీ తెలిసిన విషయమే. యూనియన్లు ఆయా సంఘాల కార్యక్రమాలకు, సభలు సమావేశాలకు జర్నలిస్టులను వాడుకోవడమే కానీ వారి ప్రధాన సమస్య ఇండ్ల స్థలాల సమస్యను తీర్చేందుకు ముందుకు రావడం లేదని విమర్శించారు. సమాజంలో ప్రతి సమస్య పరిష్కారం కావాలంటే పోరాటం చేయక తప్పడం లేదని, అదే తరహాలో నేడు ఆశా కార్యకర్తల జీతాలను పెంచేందుకు ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి అమలు చేయాలని ఖమ్మం మంత్రి క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించడం జర్నలిస్టులకు కనపడటం లేదా అని ప్రశ్నించారు. నాయకుల మాటలు నమ్మి ఇప్పటికే రెండున్నర దశాబ్దాల కాలం మోసపోయావని ప్రతి జర్నలిస్టు గమనించాలన్నారు. సమాజంలో ప్రజలందరి సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వాలు ప్రవేశపెట్టే పథకాల అమలు కోసం, జీతభత్యాలు లేకపోయినప్పటికీ, కాల పరిమితి లేకుండా రాత్రింబగళ్లు కష్టపడి జర్నలిస్టులు పనిచేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులను మోసం చేసే ప్రభుత్వాలు భవిష్యత్తులో మనుగడను కొనసాగించలేవని పేర్కొన్నారు. భార్యా, పిల్లలు, కుటుంబ నేపథ్యాన్ని వదిలి గత ఎనిమిది రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్నప్పటికీ యూనియన్లు, నాయకులు గుర్తించకపోవడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని తెలిపారు. మార్చి 31 అసెంబ్లీ సమావేశాలు ముగిసే వరకు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలనే పోరాటాన్ని రిలే నిరాహారదీక్ష గా





కొనసాగిస్తానని, కొన్ని సందర్భాల్లో జర్నలిస్టులు స్వతంత్రంగా ఆలోచించి తమ సమస్యగా పరిష్కారానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు

- మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

బిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. సోమవారం హంటర్ రోడ్డు లోని తన క్యాంప్ కార్యాలయంలో జరిగిన గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మాట్లాడుతూ కొత్త పాత అనే తేడాలేకుండా అందరూ కలసికట్టుగా పనిచేసి రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాలన్నారు. కొట్లాడి సాధించుకున్న రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలిపేందుకు గత ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కష్టపడి పనిచేసారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేతిరి రాజశేఖర్, ముడుసు నరసింహ, పస్తం యాదగిరి, పత్రి సుభాష్, పత్రి రాజ పోశాలు, పసులాది మల్లయ్య, భూక్య శంకర్, జంగం రాజు, వీరాచారి, అశోక చారి, ఎండి సలీం, ఎస్.కె అఫ్జల్, సౌరం కళ్యాణ్, రాపర్తి శ్రీను, బొమ్మకంటి సుధాకర్, కేతిరి సమ్మక్క, రంగరాజు విజయ, నాగరబోయిన మాధవి, గుమలాపురం హైమావతి, గంద్రకోటి లక్ష్మి, రాధిక, రాజు, సౌరం అజయ్, సునీల్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, మార్చి -23:**

ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రజల అర్జీలను స్వీకరించారు. సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన నడ్డి చందు తనకు లంగ్ క్యాన్సర్ వచ్చిందని, వైద్య చికిత్స నిమిత్తం సిఎంఆర్ఎఫ్ నుంచి నిధులు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఎంహెచ్ఓ కు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. కామేపల్లి మండలం సాతానిగూడెం గ్రామానికి చెందిన డి. చిన్న వెంకయ్య సర్వే నెంబర్ 175/ఘ లో వారసత్వ భూమి 17 ఎకరాల 30 గుంటల భూమి ఉందని, అందులో 7 ఎకరాల 3 గుంటల భూమి కొందరు ఆక్రమించుకున్నారని, దీనిని విచారించి, వారసత్వ హక్కులను పరిశీలించి తమ భూమిని ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తగుచర్యలు తీసుకోవాలని కామేపల్లి తహసీల్దార్ ను ఆదేశించారు. తిరుమలాయపాలెం మండలం గోపయిగూడెం గ్రామానికి చెందిన షేక్ పెంటు సాహెబ్ తనకు వికలాంగుల ఫించన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ డీఆర్డిఓ కు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరానికి చెందిన సామాజిక కార్యకర్త కే. వెంకన్న కొత్త బస్టాండ్ బైపాస్ రోడ్డులో ప్రభుత్వ స్థలంలో అక్రమంగా తాత్కాలిక నిర్మాణాలు చేపట్టారని వీటిని తొలగించాలని కోరుతూ



దరఖాస్తు చేసుకోగా, మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్ష రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# మొండి బకాయిల వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ వహించండి

- హనుమకొండ జిల్లా కలెక్టర్/జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్.
- నగరంలో ఆకస్మిక క్షేత్ర స్థాయి పన్ను వసూళ్ల పరిశీలన.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

మొండి బకాయిల వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ వహించి పన్ను వసూళ్లను వేగవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్/జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు.సోమవారం నగర పరిధిలోని 48, 49, 50, 51 డివిజన్లలో క్షేత్ర స్థాయిలో పర్యటించిన కలెక్టర్, పన్ను వసూళ్ల తీరును ప్రత్యక్షంగా పరిశీలించి సమర్థవంతంగా అమలు చేయడానికి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా నక్కలగుట్ట సర్కిల్ కార్యాలయంలోని ఈ-సేవ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్, పన్ను చెల్లింపుల ప్రక్రియపై వివరాలు తెలుసుకున్నారు. ప్రతిరోజూ ఎంత మొత్తంలో వసూళ్లు జరుగుతున్నాయి, ఏ సమయాల్లో సేవలు అందిస్తున్నారు వంటి అంశాలపై విచారించారు. 51వ డివిజన్‌లో రెవిన్యూ అధికారులతో కలిసి ఇంటింటికి వెళ్లి పన్ను వసూళ్ల విధానాన్ని పరిశీలించారు. 50వ డివిజన్‌లో పర్యటించిన సందర్భంలో, సంబంధిత డివిజన్లకు చెందిన బకాయిల జాబితా, ఇప్పటివరకు జరిగిన వసూళ్ల వివరాలు, ఇంకా వసూలు చేయాల్సిన బకాయిల జాబితా అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ జాబితాను ఆధారంగా తీసుకుని, బిల్ కలెక్టర్లు ప్రతి 20 అస్సెస్మెంట్ ల చొప్పున విభజించి వసూళ్లను చేపట్టాలని తెలిపారు.అలాగే, పి.ఓ.ఎస్ యంత్రాలను వినియోగంలో ఉంచి, ప్రజలు స్థానికంగానే పన్నులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలోని ప్రతి గృహం నుంచి పన్నులు చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు.49వ డివిజన్‌లో పర్యటించిన సందర్భంగా ఒకే ఇంటికి రెండు లేదా మూడు హౌస్ నంబర్లు ఉండడాన్ని గమనించిన కలెక్టర్, వాటిని తక్షణమే సరిచేయాలని అధికారులను ఆదేశించారు.48వ డివిజన్‌లో సుమారు 900 గృహాల నుంచి పన్ను వసూళ్లు చేపట్టాలని సూచిస్తూ, కొన్ని డివిజన్లలో రూ. లక్షల్లో బకాయిలు ఉన్నాయని తెలిపారు. లక్ష్యాలను సాధించాలంటే ప్రణాళికాబద్ధంగా పనిచేస్తూ, ప్రతిరోజూ వార్డులో కనీసం రూ. 3 లక్షల వసూళ్లు సాధించాల్సిందిగా అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సీహెచ్ఎంహెచ్ఓ డా. రాజారెడ్డి, ఆర్ఐ అనిల్ కుమార్, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛ ఆటోలకు మైకులు తప్పనిసరి చేయాలి

- నగర మేయర్ గుండు సుధారాణి.
- 24వ డివిజన్‌లో ఆకస్మిక శానిటేషన్ తనిఖీ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

స్వచ్ఛ ఆటోలకు మైకులు తప్పనిసరిగా అమర్చేలా చూడాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి శానిటేషన్ అధికారులను ఆదేశించారు.సోమవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 24వ డివిజన్‌లో ఆకస్మికంగా పర్యటించిన మేయర్, శానిటేషన్ నిర్వహణ తీరును పరిశీలించారు. శుభ్రత కార్యక్రమాలను పక్కాగా అమలు చేయాలని అధికారులకు సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మేయర్‌కు ఫిర్యాదు చేస్తూ, చెత్త సేకరణకు వచ్చే స్వచ్ఛ ఆటోలు తమ ప్రాంతానికి వచ్చినప్పుడు ముందుగా సమాచారం అందడం లేదని తెలిపారు. దీనిపై స్పందించిన మేయర్, ప్రతి స్వచ్ఛ ఆటోకు మైక్ ఏర్పాటు చేసి, తడి-పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.అలాగే చెత్త సేకరణలో ఎటువంటి జాప్యం లేకుండా ప్రతిరోజూ సమయానికి చెత్త సేకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎం.హెచ్.ఓ డా. రాజేష్, సానిటరీ సూపర్వైజర్ గోల్కొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# జీ డబ్ల్యు ఏం సి ప్రధాన కార్యాలయం లో ప్రజావాణి కార్యక్రమం

- సమస్యల పరిష్కారం కోరుతూ దరఖాస్తులు అందజేసిన నగర ప్రజలు....

- వివిధ విభాగాలకు చెందిన 90 ఫిర్యాదుల స్వీకరణ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

బల్దియా ప్రధాన కార్యాలయం లో సోమవారం గ్రీవెన్స్( ప్రజావాణి) కార్యక్రమం జరిగింది. ఈ సందర్భం గా అదనపు కమిషనర్ చంద్రశేఖర్, వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు నగర ప్రజల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అందజేసిన వినతులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాలకు చెందిన అధికారులకు అందజేశారు.

**ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా.**

1. టౌన్ ప్లానింగ్......33 2.ఇంజనీరింగ్.........18 3.రెవిన్యూ.........16. 4. హెల్త్, శానిటేషన్....12 5.నీటి సరఫరా.....11 మొత్తం = 90

ఈ కార్యక్రమంలో ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ డి ఈ సంతోష్ కుమార్ సానిటరీ సూపర్ వైజర్ భాస్కర్ సానిటరీ ఇన్స్పెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.



# అపరమేధావి డా. గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో ముజ్జుగూడెం గ్రామంలో కూరగాయల పంపిణీ

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం....**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం ముజ్జుగూడెం గ్రామంలో అపరమేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో 35 కుటుంబాలకు కూరగాయల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుగ్గిళ్ళ దివ్యమూర్తి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఎదుటి వారికి సహాయం చేయడం వల్ల వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతామని అన్నారు. మనిషి చిన్న సహాయం కూడా ఇంకొకరి జీవితాన్ని మార్చగలదని అన్నారు. మనిషి మాటలు కాదు పనులే అతని నిజమైన వ్యక్తిత్వాన్ని చూపిస్తాయని అన్నారు. మనిషి జీవితం తాత్కాలికమని అతను చేసిన మంచి పనులు శాశ్వతమని అన్నారు. ప్రతి మనిషి కూడా తనకు ఉన్నంతలో ఎదుటివారికి సహాయం చేయాలని అన్నారు. అభిమానుల సంఘం ఖమ్మం పట్టణ అధ్యక్షులు గద్దె వెంకటరామయ్య సహకారంతో ఈ కార్యక్రమం చేశామని అభిమానుల సంఘం సభ్యులు తెలిపారు. అభిమానుల సంఘం సభ్యులు మాట్లాడుతూ ఇప్పటివరకు 4 వేదికల మీద కూరగాయలు పంపిణీ చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ముజ్జుగూడెం గ్రామ సర్పంచ్ బొడ్డు వసంత,



అభిమానుల సంఘం రాష్ట్ర సమన్వయకర్త కట్టెకోలె వెంకటేశ్వర్లు, అభిమానుల సంఘం రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షులు వడ్లమూడి శ్రీనివాసరావు, అయితనబోయిన రవికుమార్, త్రినేత్ర్, ఇతర అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి తెలంగాణ అధ్యక్షుడు ఎన్ రామచంద్రరావు పిలుపుమేరకు

- అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని వెళ్తున్న.

- రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ అరెస్ట్.





**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు పిలుపు మేరకు 6గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలి అనే డిమాండ్‌తో నిర్వహించిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో పాల్గొని అసెంబ్లీ ముట్టడికి ప్రయత్నించిన రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణని అసెంబ్లీ ప్రాంతంలో అరెస్ట్ చేసి గాంధీ నగర్ పోలీస్ స్టేషన్ కి తరలించారు. అనంతరం వన్నాల వెంకట రమణ మాట్లాడుతూప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చేపట్టిన పోరాటం. అక్రమ అరెస్టులు, నిర్బంధాలు వంటి చర్యలతో ఈ ఉద్యమాన్ని అణచివేయాలన్న ప్రయత్నాలు ఎంత చేసినా, ప్రజల సమస్యలపై మా పోరాటం ఆగదు. అవినీతి, అరాచక, కమిషన్ల పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసేందుకు అసెంబ్లీ ముట్టడికి ప్రయత్నించిన బీజేపీ నాయకుల అక్రమ అరెస్టులను ఖండించారు. వారి వెంట రాష్ట్ర ఎస్సీ మోర్చ అధ్యక్షుడు కాంతి కిరణ్ , రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు నరసింహారెడ్డి , రాష్ట్ర ఓబీసీ మోర్చా మాజీ అధ్యక్షుడు ఆలే భాస్కర్ , వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిలు భాకం హరి శంకర్ , బన్న ప్రభాకర్ , రాష్ట్ర ఎస్సీ మోర్చ నాయకులు మాదాసి రాజు , 46వ డివిజన్ అధ్యక్షుడు పిట్టల రమేశ్ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# శాంతిని కోరుతున్న కవిత



ప్రపంచంలో
ఆధిపత్య అహంకారం
నిత్యం కోడైకూస్తుంది

వ్యాపార వలయంలో
యుద్ధాలు
హద్దుమీరి రంకెలేస్తున్నాయి

అగ్ర రాజ్యాలు
ఉగ్రవాద ఉన్మాదాలై
మానవత్వాన్ని మంట కలుపుతున్నాయి

సరిహద్దుల కాడ
సైన్యం
సద్ది మూటలు విప్పి
రక్తాన్ని అద్దుకుని ఆరగిస్తుంది

యుద్ధాలలో
ఆయుధాల వ్యాపారం
మరింత ఉత్సాహంగా
యుద్ధోత్సవాలను జరుపుతుంది

ఇప్పటి యుద్ధాలకు
గెలుపోటములు ముఖ్యం కాదు
ఆయుధ వ్యాపారమే ప్రామాణికం
లాభనష్టాల లావాదేవీలే ముఖ్యం

తత్వమెరిగిన కవిత్వం
జరిగిన రెండు ప్రపంచ యుద్ధాలలో
మానవత్వం ఎక్కడని నిగ్గదీస్తుంది

ప్రపంచ దేశాలలో
యుద్ధాలను నిరసిస్తూ
ఉత్సవాలకు నోచుకోని కవితోత్సవం
ప్రపంచ శాంతి కోసం ఎలుగెత్తి
చాటుతుంది

**--- కట్టెకోల చిన నరసయ్య**

**9951260316**

**(ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా)**

# 108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ

- తనిఖీ చేసిన ఎమర్జెన్సీ మేనేజ్మెంట్ ఎగ్జిక్యూటివ్

- దానోజుల మనోహర్

**అన్నపురెడ్డిపల్లి,మార్చి 23,నిలగిరి వార్త:-**

భద్రాద్రి జిల్లాలో అన్ని మండలాల్లో సంజీవని ప్రాణదాతలుగా అంబులెన్సు సేవలందిస్తున్నాయని,అన్నపురెడ్డిపల్లి మండలానికి కేటాయించినటువంటి 108 అంబులెన్స్ వాహనాన్ని సోమవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రోగ్రాం మేనేజర్ నజీరుద్దీన్ ఆదేశాల మేరకు భద్రాచలం డివిజన్ ఎమర్జెన్సీ మేనేజ్మెంట్ ఎగ్జిక్యూటివ్ దానోజుల మనోహర్ ఆకస్మిక తనిఖీ చేశారు. అంబులెన్స్ లోనీ వైద్య పరికరాలు మందులు,వాహనం యొక్క ఫిట్నెస్ అన్ని తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో 108 సేవలు అందరికీ అందుబాటులో ఉన్నాయని గోల్డెన్ అవర్ లో క్షతగాత్రులను హాస్పిటల్ కి తరలించడంలో అన్నపురెడ్డిపల్లి సిబ్బంది ఎప్పుడు అప్రమత్తంగా ఉంటారని తెలియ జేశారు. అంబులెన్స్ లో అత్యాధునిక సాంకేతిక తో 24 గంటలు ఈ సేవలు అందుబాటులో ఉంటాయని ప్రజలు ఈ సేవలను అత్యవసర సమయంలో సద్వినియోగం చేసుకోవాలని అనుభవజ్ఞులైన సిబ్బందితో ఫిట్నెస్ కలిగిన వాహనాలు సేవలందించడానికి సిద్ధంగా ఉన్నాయి అని తెలియజేశారు.



# టిటిడి కార్యాలయంలో ఘనంగా శ్రీ సీతారామచంద్ర కళ్యాణ మహోత్సవ అంకురార్పణ

- పసుపు కొమ్ములు కొట్టి అక్షింతలు కలిపిన మహిళా భక్తులు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి మార్చి 23:**

ఈ నెల 27వ తేదీన స్థానిక టీటీడీ ఆవరణలో నిర్వహించనున్న శ్రీ సీతారామచంద్ర కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక టీటీడీ కార్యాలయంలో శ్రీ సీతారామచంద్ర కళ్యాణ మహోత్సవ అంకురార్పణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీ సీతారామచంద్ర కళ్యాణ మండలి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పూజా కార్యక్రమంలో కార్యక్రమ కర్తలు టిటిడి జిల్లా కోఆర్డినేటర్ కర్నాటి రామకృష్ణారెడ్డి దంపతులు, మందడపు శంకర్ రెడ్డి దంపతులు, బోయినపల్లి కోటిరెడ్డి దంపతులు, తదితర దంపతులు శ్రీ సీతారామచంద్ర కళ్యాణ మహోత్సవం అంకురార్పణ పూజ పీటలపై కూర్చుని పూజలు నిర్వహించారు. అయ్యవారు లక్ష్మీనారాయణ చేత ఈ కార్యక్రమం నిర్వహించారు. అయ్యవారు గణపతి పూజ పుణ్యావహచనం పూజలు నిర్వహించి భక్తులను ఆశీర్వదించారు. అనంతరం మహిళా భక్తులు పసుపు కొమ్ములు కొట్టి, అక్షింతలు కలిపారు. శ్రీ సీతారామచంద్ర కళ్యాణ మండలి కమిటీ సభ్యులు మందడపు శంకర్ రెడ్డి, కొండేటి గోపి, కర్నాటి రామకృష్ణారెడ్డి, బోయినపల్లి కోటిరెడ్డి, ఉప్పల సత్యనారాయణ రెడ్డి, పబ్బరాజు అచ్యుత రామారావులతోపాటు, టీటీడీ హిందూ ధర్మం ప్రచార కార్యకర్త పిలక నాగేందర్ రెడ్డి, భక్తులు శ్రీదేవి, వనం అప్పాజీ తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలను వెంటనే అందజేయాలి

- 40 వ డివిజన్ కార్పొరేటర్ మధుపల్ల రవి ఆధ్వర్యంలో.

- మహానగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం ఎదుట ధర్నా.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

డివిజన్లోని నిరుపేద కుటుంబాలకు చెందిన వారు పెన్షన్ ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారందరికీ ప్రభుత్వం వెంటనే పింఛన్లు మంజూరు చేసి లబ్ధిదారుల అకౌంట్లో డబ్బులు జమ చేయాలని లేకుంటే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని 40 డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. సోమవారం రోజున వరంగల్ మహానగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం ఎదుట గత మూడు సంవత్సరాల నుండి దరఖాస్తులు పెట్టుకున్న వితంతు వృద్ధాప్య వికలాంగులు బీడీ కార్మికురాలు ఒంటరి మహిళ చేనేత గౌడ వృత్తిదారులు అర్హులైన వారితో ధర్నా కార్యక్రమం జరిగినది కార్పొరేటర్ మరుపల్ల రవి మాట్లాడుతూ గత మూడు సంవత్సర నుండి ఆసరా పింఛన్ల కొరకుదరఖాస్తులు పెట్టుకున్న వారందరికీ అధికారులు విచారణ జరిపి చేతులు దులుపుకున్నరే తప్ప వారి అకౌంట్ లో డబ్బులు పడడానికి చొరవ చూపలేదన్నారు ప్రతివారికి ఆన్లైన్లో అప్రూవడ్ అని చూపిస్తుందనీ ఆయన అన్నారు బ్యాంకులలో లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ కావడం లేదన్నారు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లబ్ధిదారులు ఏమి అడగకుండానే నాటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు వారి యొక్క జీవన స్థితిగతులను గమనించి అనేక సంక్షేమ పథకాలు పెట్టి వేఞ వెంటనే అమలుపరిచినారన్నారు నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెబుతూ ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్నారన్నారు దరఖాస్తులు పెట్టుకొని లబ్ధిదారులు కొత్త స్కీములు అడగటం లేదని గత 30 సంవత్సరాల నుంచి కొనసాగుతున్న పాత పింఛన్ స్కీమ్ ని అమలుపరచాలని కోరుతున్నారని ఆయన అన్నారు అర్హులైన వారందరికీ త్వరలోనే వారి వారి అకౌంట్లో డబ్బులు వేయాలన్నారు విచిత్ర కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి నశించాలని ఆరులైన వారందరికీ పింఛన్లు



వెంటనే మంజూరు చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేసినారు ఆందో ఆందోళన చేస్తున్న వారి వద్దకే వచ్చి వినతిపత్రం తీసుకోవాలని ఆందోళన కారులు కోరగా గ్రీవెన్స్ సెల్ కార్యక్రమంలో నుండి బయటకు వచ్చి సిటీ ప్లానర్ రవీందర్ వాడేకర్ వినతిపత్రం తీసుకొని ఆందోళన చేస్తున్న వారితో మాట్లాడుతూ వినతిపత్రంలో పేర్కొన్న విధంగా కమిషనర్ దృష్టికి తీసుకు వస్తానని ఆయన తెలిపారు ఇట్టి ధర్నా కార్యక్రమాన్ని మట్టవాడ ఎస్సై ఆందోళన విరమింప చేశారు ఈ ధర్నా కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు వనం కుమార్, మరుపల్ల గౌతం, గోనె మధు, కళ్యాణ పు వెంకటేశ్వర్లు, అస్మా, మడుత నరహరి, ఆడెపు నగేష్ నేత, బత్తిని రాజు, మంద బాబు, అవునూరి అశోక్, అరుణ, కోడం జయ, గుడిమల్ల కవిత,కెంచ లక్ష్మి, బైరి శెట్టి స్వరూప, బొల్లం స్రవంతి, తోట కల్పన, పోతు నిర్మల, బూర మధు లు ఉన్నారు.

# కోటగిరి గీత పారిశ్రమ సహకార సంఘం లో అవినీతికి పాల్పడుతున్న డి సాయ గౌడ్ డి శ్రీధర్ గౌడ్ పై అధికారులు చట్టరీత్యా చర్య తీసుకోవాలి

**కోటగిరి, మార్చి 23, నీలగిరి వార్త ప్రతినిధి.**

కోటగిరి మండల కేంద్రంలో ఎస్ ఫంక్షన్ హాల్ లో కోటగిరి గీత పరిశ్రమ సహకార సంఘం ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ ప్రెస్ మీట్ ని ఉద్దేశిస్తూ టిసిఎస్ అధ్యక్షులు డి శంకర్ గౌడ్ మాట్లాడుతూ కోటగిరి సహకార సంఘం గ్రూపు సొసైటీ రిజిస్ట్రేషన్ నెంబర్ 242 గల గ్రూప్ సొసైటీలో 60 కల్లుగీత కార్మికు లా కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నారు గత రెండు సంవత్సరాల నుండి కోటగిరి డిపో మేనేజ్మెంట్ గా డి సాయ గౌడ్ క్యాషియర్ గా డి శ్రీధర్ గౌడ్ కొనసాగుతున్నారు కోటగిరి డిపో జమ ఖర్చులు లెక్కలు ఇలాంటి ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు గత రెండు సంవత్సరాల నుండి లక్షల రూపాయలు దోచుకొని దాచుకుంటున్నారు షేర్ పార్టనర్లకు లెక్కలు చెప్పకుండా అడిగిన వారిపై దౌర్జన్యం చేస్తూ ఇటు గీత కార్మికుల అటు సొసైటీ సభ్యులకు విభజించి పాలిస్తున్నారు చీమలన్నీ పుట్ట పెట్టుకుంటే అందులో విష నాగులు పండుకున్నట్టుగా తండ్రి కొడుకులు కల్లు సొసైటీ నీ చేతిలో తీసుకొని ఇష్టరాజంగా పాలిస్తున్నారు అవినీతికి పాల్పడుతూ రాజ్యమేలుతున్నారు నష్టాలు లాభాలు చూపించకుండా సొసైటీ సభ్యులకు డబ్బులు పంచకుండా రోజువారీగా వచ్చిన డబ్బులతో విలాసమైన జీవితాలు గడుపుతున్నారు అవినీతికి పాల్పడుతున్న తండ్రి కొడుకుల పై చట్ట రిత్యా చర్య తీసుకోవాలని ఈ విషయంపై నిజాంబాద్ జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ గారికి లిఖితపూర్వంగా ఫిర్యాదు చేస్తామని అన్నారు ఈరోజు నుంచి కోటగిరి గీత పరిశ్రమ సహకార సంఘం గ్రూపు సొసైటీ నీ పాలకవర్గం ద్వారా కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు. ఏ. విఠల్ గౌడ్, టి సి ఎస్ ఉపాధ్యక్షులు. ఆర్.అరుణ్ కుమార్, గౌడ్,కార్యదర్శి. ఎస్.సాయి బాబా గౌడ్,గౌడ సంఘం నాయకులు. ఆర్.శ్యామ్ సుందర్ గౌడ్, ఆర్.రమేష్ గౌడ్, ఏం.నాగ గౌడ్, ఎస్.శ్రీనివాస్ గౌడ్, పాల్గొన్నారు.



# అంత్యక్రియలకు ఎన్నారై కోనేరు శశాంక్ ఆర్థిక సహాయం

**కోటగిరి, మార్చి 23, నీలగిరి వార్త ప్రతినిధి.**

కోటగిరి మండల కేంద్రానికి చెందిన గొంటి సాయవ్వ (65) అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందగా ఆమె కుటుంబ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా బాన్సువాడ నియోజకవర్గ బిజెపి నాయకులు, ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ అంత్యక్రియలకు ఆర్థిక సహాయం సోమవారం అందజేశారు. మృతురాలి వివరాలు కోటగిరి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు వేముల నవీన్ ద్వారా తెలుసుకున్న కోనేరు శశాంక్ తన కోనేరు ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతక్రియలకు రూ.5000 ఆర్థిక సాయం వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఆమె మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎన్నారై కోనేరు శశాంక్ వారి కుటుంబీకులను కలిసి ఆర్థిక సహాయాన్ని మృతురాలి భర్త రాములకు అందజేశారు. ఈ కార్యక్రమంలో.. బిజెపి మండల అధ్యక్షుడు వేముల నవీన్, నాయకులు మామిడి శ్రీనివాస్, స్థానిక నాయకులు కన్నం శ్రీనివాస్, హస్కుల రవి తదితరులు ఉన్నారు.



# అమరుల త్యాగాలే దేశ స్వాతంత్ర్యం

**- భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల చిత్ర పటాలకు పూల మాళలు వేసి ఘన నివాళి**

**- ప్రధానోపాధ్యాయులు ముఖేష్ కటుకూరి ఆధ్వర్యంలో**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం సనుగుల ప్రాథమిక పాఠశాలలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల చిత్ర పటాలకు పూల మాళలు వేసి ఘన నివాళి అర్పించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ముఖేష్ కటుకూరి మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య కోసం ప్రాణ త్యాగాలు చేసి మనషులని చంపగలరేమో కాని వారి ఆదర్శాలను చంపలేరని అసువులను తృణప్రాయంగా ఓవదిలిన ఎందరో నాయకుల ఫలితమే మన దేశ స్వాతంత్ర్య అని బ్రిటీష్ వారితో స్వేచ్ఛా సమరంలో అపూర్వ త్యాగం చేసిన అమరవీరులు భగత్ సింగ్, శివరామ్ రాజ్ గురు, సుఖ్ దేవ్ ల వర్ధంతి సందర్భంగా స్మరించుకోవడం అంటే దేశ స్వాతంత్ర్య సంగ్రామాన్ని మనన చేసుకోవడం అని అన్నారు దేశ స్వాతంత్ర్య కోసం ఈ ముగ్గురు యువ విప్లవకారులు దేశ స్వాతంత్ర్యానికి తమ ప్రాణాలను అర్పించి భారత చరిత్రలో చిరస్మరణీయులయ్యారు వారి త్యాగం దేశ యువతకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని భగత్ సింగ్ రాజ్ గురు, సుఖ్ దేవ్ లు బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడి, 1931 మార్చి 23న వీరమరణం పొందారు. వారి త్యాగం ఫలితంగానే మనకు స్వేచ్ఛ లభించిందని ఈ దేశం చరిత్ర ఉన్నన్ని రోజులు వారు భారతీయులు గుండెల్లో చిరస్మరనీయులుగా ఉంటారని అన్నారు విద్యార్థులకు దేశభక్తి, త్యాగం, ధైర్యం వంటి విలువలను వారి నుండే అవలంబించాల్సిన అవసరం ఉందన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేకల పద్మ, కోరెపు శ్రీనివాస్, నాతరి నాగమణి, చింతల హరిష్మ, ఎగోళం మాదవి, యాస నవ్య విద్యార్థులు పాల్గొన్నారు.



# అనుమతులు లేకుండా రైస్ మిల్లు నిర్మిస్తే వాటిపై తగిన చర్య తీసుకోవాలి

**కోటగిరి ,మార్చి 23 ,నీలగిరి వార్త ప్రతినిధి.**

కోటగిరి/పోతంగల్, ఉమ్మడి మండలాల్లో అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారని బిజెపి నాయకులు తాసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సోమవారం సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోటగిరి మండలంలో నూతన రైస్ మిల్లు నిర్మాణం పై అనుమతులు లేకుండా నిర్మిస్తున్నారని వాటిని అనుమతి పొందేలా చూడాలని వారు వివరించారు రైస్ మిల్లు నిర్మాణం పట్ల రోడ్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని బిజెపి నాయకులు తీవ్రంగా మండిపడుతున్నారు ఇట్టి విషయమై పై అధికారులు ఇంపార్టుమెంటు డిపార్ట్మెంట్ వాళ్ళు నూతన రైస్ మిల్లు నిర్మాణం చేపడితే తప్పకుండా అనుమతులు తీసుకొని నిర్మించుకోవాలని పై అధికారులను కోరుతున్నామని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఏముల నవీన్, వడ్ల శ్యామ్, పుల్లల మోహన్రావు. నాగలి శ్రీనివాస్, జగదీష్, మామిడి సాయిలు, విలాస్, శ్యామ్, మామిడి శీను, తదితరులు పాల్గొన్నారు.



# మీ ప్రాణ త్యాగం వృధా కాదు మీ ఆశయాన్ని కొనసాగిస్తాం

**- సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

సోమవారం సిపిఐ వరంగల్ జిల్లా కార్యాలయం తమ్మెర భవన్ శివనగర్లో భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ ల 95వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా మాట్లాడుతూ. విద్యార్థి దశ నుండే భారతదేశ స్వతంత్ర ఉద్యమానికి స్వాతంత్ర్య జ్వాలలను తన మనసు నిండా నింపుకొని స్వాతంత్రం ఉద్యమం వైపు ఆకర్షితులై భారత దేశ స్వతంత్ర సంగ్రామం వైపు అడుగులు వేశారు అన్నారు.స్వాతంత్ర పోరాటం ఉవెత్తిన ఎగసి పడుతున్న తరుణంలో 1929 నా పార్లమెంట్ పై బాటకేశ్వర దత్ తో పొగ బాంబులు వేసి కరపత్రాలు విధి జల్లి విప్లవం వర్ధిల్లాలి. నినాదాలు ఇచ్చాడు భగత్ సింగ్ కు భారతరత్న ఇవ్వాలి ఆయన చరిత్రను పాఠ్యాంశాలో చేర్చాలి అన్నారు.మార్క్సిజం వైపు భగత్ సింగ్ ఆలోచనలు భగత్ సింగ్ అతని సహచరులు భారత కమ్యూనిస్టు పార్టీ వైపు ఆకర్షితులై భారత కమ్యూనిస్టు పార్టీకి నాయకత్వం వహించారు భగత్ సింగ్ రాజు గురు సుఖదేవ్ ల ఉరిని ఆపి ఉంటే దేశంలో ఉన్న యువత విద్యార్థుల్లో భగత్ సింగ్ స్వాతంత్ర జ్వాలలను మరింత రగిలించేవాడని ఆయన అన్నారు భగత్ సింగ్ బలిదానం ద్వారా అమరవీరుడిగా భగత్ సింగ్ గుర్తింపు పొందాడు భగత్ సింగ్ మరణం తర్వాత దేశంలో విప్ల ఉద్యమాలు మరింత బలపడ్డాయని సార్వభౌమ అధికారం లౌకికవాదం సోషలిజం సెక్యులరిజం కమ్యూనిజం కోసం పోరాడుతున్న ఎందరికో గొప్ప స్ఫూర్తి ప్రదాత భగత్ సింగ్ అని ఆయన కొనియాడారు నేటి తరానికి స్ఫూర్తిదాత చరిత్ర వీరుల్ని విప్లవదీరులని పట్టిస్తుంది అలాంటి పోరాట యోధుడిని భగత్ సింగ్ భారతమాత సంఖ్యలను తెంచేందుకు ఉరితాడుని పూలమాలలుగా వేసుకొని ధైర్యశాలి ఆదర్శానికి నిలువెత్తు నిదర్శనం భగత్ సింగ్ రాజు గురు సుఖదేవ్ లను ఆదర్శంగా తీసుకొని నేటి యువత విద్యార్థులు విద్యా కాషాయకరణ కార్పొరేటీకరణ ప్రైవేటీకరణ మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి దండు లక్ష్మన్ జిల్లా కార్యవర్గ సభ్యులు గన్నారపు రమేష్ గుండె బద్రి జిల్లా సమితి సభ్యులు తాళ్ళపల్లి జాన్ పాల్ ల్యాదల్ల శరత్ తాళ్ళపల్లి రహేళ పరికిరాల రమేష్ మస్క సుధీర్ చిట్యాల సువర్ణ దస్రు నాయకులు సంద్ర కుమార్ గణేష్ రజ్ తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడ తిప్పాపూర్ గోశాలలో గోవుల సంరక్షణపై ఈఓ సమీక్ష

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం పరిధిలో ఉన్న తిప్పాపూర్ గోశాలను ఆలయ ఈఓ ఎల్.రమాదేవి పరిశీలించారు. వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని గోశాలలో గోవులకు కల్పిస్తున్న సౌకర్యాలను సమీక్షించారు.గోవులకు ఎండ వేడి తాకకుండా ఉండేందుకు షెడ్డు చుట్టూ గ్రీన్ నెట్ ఏర్పాటు చేయడం, కూలర్లు, ఫ్యాన్లు ఏర్పాటు చేయడం, చలువ పందిళ్లు ఏర్పాటు చేయడం వంటి చర్యలను పరిశీలించారు. అలాగే గోవులకు తాగునీరు, కార్న్ సైలేజ్,(పశువులకు ఇచ్చే ప్రత్యేక ఆహారం) సరైన విధంగా అందుతున్నాయా అనే విషయాన్ని కూడా పరిశీలించారు.గోవులకు అందిస్తున్న ఆహారాన్ని స్వయంగా పరిశీలించి, వాటికి పెట్టి గోవులు తింటున్నాయా లేదా అని కూడా ఈఓ రమాదేవి చూశారు. గోవుల ఆరోగ్య పరిస్థితిపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గోవులకు ఎలాంటి లోటు రాకుండా పూర్తి స్థాయిలో సంరక్షణ కల్పించాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు వంశీ మరియు సిబ్బంది అర్చకులు తదితరులు పాల్గొన్నారు.









# జర్నలిస్టులు-- చలో హైదరాబాద్

**- జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు సోమయ్య పిలుపు**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి మార్చి -23:**

ప్రభుత్వ వివక్షకు నిరసనగా... 25 వ తేదీన జర్నలిస్టుల 'చలో హైదరాబాద్'; పెద్ద సంఖ్యలో పాల్గొనాలని జర్నలిస్టులకు పిలుపు: మామిడి సోమయ్య, టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడుఈ నెల 25 వ తేదీన ఉదయం 11:00 గంటలకు రాష్ట్రవ్యాప్తంగా 'చలో హైదరాబాద్ఐ&పీఆర్ ఆఫీస్' నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్యం, వివక్షాపూరిత వైఖరికి నిరసనగా ఈ ప్రదర్శన నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లలో పాత్రికేయ వర్గాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆయన పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమం పట్ల చూపుతున్న తీవ్ర వివక్షకు ఇటీవల అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ స్పష్టమైన సాక్ష్యమని ఆయన నొక్కి చెప్పారు. బడ్జెట్‌లో పాత్రికేయుల సంక్షేమం గురించి, వారి శ్రేయస్సు గురించి ఒక్క మాట కూడా ప్రస్తావించకపోవడం దిగ్భ్రాంతికరమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా, పాత్రికేయులకు కనీస కొత్త అక్రిడిటేషన్ కార్డులు లేదా ఆరోగ్య కార్డులు కూడా జారీ చేయడంలో విఫలమైందని ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, పాత్రికేయులకు గృహ స్థలాల కేటాయింపుపై అసలు చర్చ జరగడం లేదని, సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపి ఈ స్థలాలను అందించే బాధ్యత నుండి ప్రభుత్వం తప్పించుకుంటోందని ఆయన ఆరోపించారు. మీడియా అకాడమీకి ఇంకా పాలక మండలిని ఏర్పాటు చేయకపోవడాన్ని ఆయన విమర్శించారు. అనేక ఇతర రాష్ట్రాల్లో పదవీ విరమణ చేసిన పాత్రికేయులు పింఛన్లు పొందుతుండగా అది చూసి కూడా మన పాలకులు మన రాష్ట్రంలో ఉన్న విలేకరులపై చవితి తల్లి ప్రేమ



కురిపిస్తున్నారు.

# ఉత్తమ మహిళా అవార్డు అందుకున్న మాజీ మున్సిపల్ చైర్ పర్సన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

హైదరాబాద్ రవీంద్రభారతి లోని ఏర్పాటుచేసిన శివంగి ఉమెన్స్ పవర్ ఉత్తమ అవార్డును అందుకున్న తాజా మాజీ మున్సిపల్ చెర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా మాట్లాడుతూ, వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలకు ఉత్తమ ఆత్మీయ పురస్కారాలు ఏర్పాటు చేశారని తెలియజేశారు.




# ప్రజావాణి లో 96 దరఖాస్తులు

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి : నీలగిరి వార్త:**

కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ వివిధ సమస్యలపై వచ్చిన ఆయా శాఖలకు సంబంధించిన 96 అర్జీలను అర్జీదారుల నుండి స్వీకరించారు. ఈసందర్భంగా అధికారులతో మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చిన అర్జీలను అత్యంత ప్రాధాన్యతగా గుర్తించి తక్షణమే స్పందించి పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజావాణి లో ఏసి ఎల్ బి మధు మోహన్, సీఈఓ చందర్, ఆర్డీవో వీణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సిరిసిల్ల జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపు.. ఈ-మెయిల్ ద్వారా హెచ్చరిక

- రంగంలోకి బాంబు స్క్వాడ్.. కోర్టు ప్రాంగణంలో ముమ్మర తనిఖీలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రధాన న్యాయస్థానానికి గుర్తు తెలియని వ్యక్తుల నుంచి బాంబు బెదిరింపు రావడంతో సోమవారం ఉదయం తీవ్ర కలకలం రేగింది. కోర్టు అధికారిక ఈ-మెయిల్‌కు పంపిన సందేశంలో దుండగులు కోర్టు ప్రాంగణంలో బాంబు పెట్టినట్లు, అది పేల్చివేస్తామని హెచ్చరించారు.ఈ మెయిల్‌ను గమనించిన కోర్టు సిబ్బంది వెంటనే ఉన్నతాధికారులు మరియు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కోర్టు ప్రాంగణాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకున్నారు.తదుపరి చర్యగా డాగ్ స్క్వాడ్ మరియు బాంబు డిస్పోజల్ బృందాలు రంగంలోకి దిగాయి. కోర్టు గదులు, పరిసర ప్రాంతాలు, వాహనాల పార్కింగ్ ప్రాంతాల్లో గంటల తరబడి విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. పరిస్థితిని పూర్తిగా అదుపులోకి తీసుకునేందుకు భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేశారు.




# చందుర్తి బోయినీపల్లి ఇల్లంతకుంట మండల సర్పంచ్ లకు శిక్షణ కార్యక్రమం

- నూతన సర్పంచులకు 23 నుండి ఐదు రోజులు 27 వరకు ప్రత్యేక శిక్షణ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు చందుర్తి మండలం బోయిన్పల్లి మండలం ఇల్లంతకుంట మండలం మూడు మండలాల నూతన సర్పంచులకు సోమ వారం నుండి ఐదు రోజులు నూతన సర్పంచ్ లకు శిక్షణ ఇచ్చారు గ్రామంలో జరిగే అన్ని కార్యక్రమాలను ఏ విధంగా అనుసరించాలి దానిపై శిక్షణ ఇవ్వడం జరిగింది మరియు రాజ్యాంగం పంచాయతీరాజ్ చట్టం ప్రకారం గ్రామ పరిపాలన వ్యవస్థ పై సర్పంచులందరికీ శిక్షణ ఇచ్చారు మొదటిరోజు అన్ని గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో బోయిన్పల్లి ఎంపీడీవో మరియు చందుర్తి ఎంపీఓ కొనరావుపేట ఈజీఎస్ ఏపీవో అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక

- విద్యుత్ శాఖలో నూతన విధానాలు
- సమస్యకు పరిష్కార దిశగా విద్యుత్ శాఖ
- ముఖ్యఅతిథిగా ఫోరం చైర్మన్ ఎరుకల నారాయణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ ( టి జి ఎన్ పీ డీ సీ ఎల్ ) ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి (ఐఏఎస్) ఆదేశాల మేరకు కన్స్యూమర్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ ఫోరం×× ప్రత్యేక వేదికను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలంలోని వేల్పుగొండ 33/11 కేవీ సబ్ స్టేషన్ ప్రాంగణంలో జరగనుంది. ఈ వేదికలో విద్యుత్ సరఫరా లోపాలు, బిల్లింగ్ సమస్యలు, కొత్త కనెక్షన్లకు సంబంధించిన ఇబ్బందులు, మీటర్లకు సంబంధించిన సమస్యలు మరియు ఇతర సేవలపై వినియోగదారులు తమ ఫిర్యాదులను నేరుగా అధికారులకు తెలియజేసి పరిష్కారం పొందవచ్చు కావున. విద్యాశాఖ తెలియజేయునది ఏమనగా విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి సమస్యలు ఉన్న వేల్పుగొండ సబ్ స్టేషన్ లో జరగబోయే సమావేశానికి హాజరు కాగలరని విజ్ఞప్తిఈ సమావేశానికి ఫోరం చైర్మన్ ఎరుకల నారాయణ, టెక్నికల్ మెంబర్ సలంద్ర రామకృష్ణ, ఫైనాన్స్ మెంబర్ శేర్ల సత్యనారాయణ, నాలుగో స్వతంత్ర సభ్యుడు మర్రిపల్లి రాజాగౌడ్ హాజరుకానున్నారు.పాల్వంచ, మాచారెడ్డి, రామారెడ్డి, సదాశివనగర్ మండలాల విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలను



అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని అధికారులు కోరారు. అవసరమైన సమాచారం కోసం టోల్ ఫ్రీ నంబర్ 1912 ను సంప్రదించవచ్చని తెలిపారు.

# వీరులకు ఘన నివాళులు అర్పించిన భగత్ సింగ్ రెవల్యూషన్ సంఘం

- మునీర్ అంటే ఉద్యమం, ఉద్యమం అంటే మునీర్..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి భగత్ సింగ్ రెవల్యూషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 95వ వర్ధంతి పురస్కరించుకొని మండల కేంద్రంలో వీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రెవల్యూషన్ సంఘం అధ్యక్షుడు ఎండి అక్బర్ ఖాన్, సంఘం వ్యవస్థాపకులు అనిల్ భగత్, పట్టణ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గండ్ల సంజీవ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కడారీ శ్రీధర్ లు కలిసి విప్లవ వీరులు రాంప్రసాద్ బిస్మిల్, అష్ఫాఖుల్లా ఖాన్, రాజేంద్ర లాహిరి, చంద్రశేఖర్ అజాద్, ఠాకూర్ రోషన్ సింగ్, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్, సీనియర్ జర్నలిస్ట్ ఎండి మునీర్ ల చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గండ్ల సంజీవ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కడారీ శ్రీధర్ మాట్లాడుతూ మందమర్రి పట్టణానికి చెందిన భగత్ సింగ్ రెవల్యూషన్ స్వచ్ఛంద సంస్థ దశాబ్దనర కాలంగా అన్నదానం, మెగా రక్తదాన శిబిరాలు, అత్యవసర సమయంలో రక్తదానం, కార్మిక ప్రాంతంలో వైద్య శిబిరాలు, అనాధ మృతదేహాలకు అంతక్రియలు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 50000కు పైగా నోట్ పుస్తకాలు పంపిణీ, పదోవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్, మండుటెండలు బాటసారిల కోసం చలివేంద్రాలు, మజ్జిగ పంపిణీ, ఉపాధి అవకాశాల పై విదేశీ ప్రతినిధులతో ఇంజినీరింగ్ విద్యార్థులకు అవగాహన సదస్సులు, తెలంగాణ ఉద్యమంలో భాగంగా క్రియాశీల పాత్ర, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, ఓటు హక్కు పై 5లక్షల కరపత్రాల పంపిణీ, సామాజిక స్పృహతో సామాజిక సమస్యల పై నిత్యం స్పందిస్తు మన్ననలను పొందారని అన్నారు. అక్బర్ అనిల్ కలిసి 2010లో భగత్ సింగ్ రెవల్యూషన్ సంఘం ఏర్పాటు చేసి నిర్వహించిన అనేక సేవా కార్యక్రమాలకు గాను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కలెక్టర్లు, మంత్రులు, ఎస్పీ ల చేతుల మీదుగా ఉత్తమ స్వచ్ఛంద సంస్థగా, ఉత్తమ స్వచ్ఛంద సేవకులుగా 25కు పైగా అవార్డులు అందుకోవడం జరిగింది అంటే ఎంతో గొప్ప విషయం అన్నారు. అనంతరం అనిల్ భగత్, అక్బర్ ఖాన్ మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు,



సుఖ్ దేవ్ లు అంటే పోరాట స్ఫూర్తి అని అన్నారు. దేశం కోసం బలిదానం చేసిన వీరుల త్యాగం మరువలేనిది అని అన్నారు. భారత్ ప్రజానికానికి త్యాగమూర్తులు ఇచ్చిన సందేశం విప్లవం అంటే బాంబులు తుపాకులు మాత్రమే కాదని విప్లవం అంటే మార్పు అని, విప్లవం అంటే అణచివేతు, అక్రమాలను ప్రశ్నించడం అని స్పష్టం చేశారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్, రాంప్రసాద్ బిస్మిల్, అష్ఫాఖుల్లా ఖాన్, రాజేంద్ర లాహిరి, చంద్రశేఖర్ అజాద్, ఠాకూర్ రోషన్ సింగ్, సుభాష్ చంద్రబోస్ వంటి వీరులు మరణించి వందేళ్లు కావస్తున్నా దేశ యువతలో నేటికి సజీవంగా ఉన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎంతగానో కృషి చేసిన స్వర్గీయ మునీర్ సార్ సేవలను గుర్తు చేశారు. సింగరేణి కార్మికుల హక్కుల కోసం చివరి నిముషం వరకు పోరు చేసిన మునీర్ సింగరేణి నల్ల నేలలో సజీవంగా ఉంటారని మునీర్ అంటే ఉద్యమం, ఉద్యమం అంటే మునీర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు రాజు, శ్రీనివాస్, జీడి సారంగం, భగత్ సింగ్ రెవల్యూషన్ సంఘం సభ్యులు ఎండి జుబేర్, జిలకర సంపత్, మండల రాజు, గడ్డం కృష్ణకాంత్, డి.జీ చొప్పదండి స్వామి, దూడపాక శ్రీనాథ్, మర్రి మహేష్, బాబా, వెంకటేష్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు..

# భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో విద్య, ఉపాధి హక్కులకై పోరాడుదాం

- ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజు గురు సుఖదేవుల 95వ వర్ధంతి
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్
- డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గాంతుల మహేష్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం రోజున భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డివైఎఫ్ఐ) జిల్లా కమిటీల ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ ల వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గాంతుల మహేష్ లు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం అతి చిన్న వయసులోనే ఉరికంబాన్ని ముద్దాడిన మహనీయులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవులని అన్నారు వారి పోరాట స్ఫూర్తితో నేటి ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై పోరాటం చేసి విద్య ఉపాధి హక్కులను సాధించుకోవాలని అన్నారు. దేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేశారని భగత్ సింగ్ బాటలోనే రాజు గురు సుఖదేవులు పయనించారని అన్నారు భగత్ సింగ్ కుటుంబ నేపథ్యం చిన్నప్పటినుంచి స్వాతంత్ర పోరాటంలో ఉన్నందున భగత్ సింగ్ చిన్నతనం నుంచే స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారు ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదంతో దేశ యువతను ఏకం చేసి స్వాతంత్ర ఉద్యమం




వైపు నడిపించారని అన్నారు జలియన్ వాలాబాగ్, చౌరీ చౌర, సహాయ నిరాకరణ ఉద్యమం వంటి సంఘటనల ద్వారా బ్రిటిష్ పార్లమెంటుపై పొగ బాంబు వేసి ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదంతో బ్రిటిష్ ప్రభుత్వాన్ని భయపెట్టారని అన్నారు బ్రిటిష్ ప్రభుత్వం మార్చి 23న భగత్ సింగ్ రాజు గురు సుఖదేవులను ఉరితీసారని తెలిపారు వారి ఆశయ సాధన కోసం నేతి యువత విద్యార్థులు పాటుపడలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్ కుమార్, శ్రీరాముల సంజన, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ ,కార్యదర్శి రమణ, ఐద్వా కార్యదర్శి విమల ,ఎస్ఎఫ్ఐ నాయకులు నవీన్, సతీష్, శివ, జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల భద్రతలో ముందున్న ఆర్‌పిఎఫ్.!!

- మరిచిపోయిన బ్యాగ్ సేఫ్‌గా యజమానికి అప్పగింత.
- ఆర్‌పిఎఫ్ సేవలకు బ్యాగ్ యజమాని కృతజ్ఞతలు.

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి:**

**మార్చ్ 23 :**

రామగుండం రైల్వే స్టేషన్ లో రైలులో ప్రయాణిస్తూ అనుకోకుండా వదిలిపోయిన లక్షల రూపాయల విలువైన బ్యాగ్‌ను ఆర్‌పిఎఫ్ సిబ్బంది చాకచక్యంగా గుర్తించి యజమానికి సురక్షితంగా అందించిన సంఘటన రామగుండం స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితేడ రైలు నంబర్ 12724 బయలుదేరిన తరువాత సాధారణ తనిఖీల్లో భాగంగా రౌండ్లు నిర్వహిస్తున్న సమయంలో, రామగుండం వద్ద విధుల్లో ఉన్న హెడ్ కానిస్టేబుల్ ప్రదీప్ ఒక అనాథ లగేజీ బ్యాగ్‌ను గమనించారు. పరిస్థితిని అంచనా వేసిన ఆయన వెంటనే అప్రమత్తమై, భద్రతా నిబంధనలను పాటిస్తూ వీడియో రికార్డింగ్ మధ్య ఆ బ్యాగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి తనిఖీలో భాగంగా బ్యాగ్‌లో ఉన్న మొబైల్ ఫోన్‌కు కాల్ రావడం ద్వారా యజమాని వివరాలు బయటపడ్డాయి. వాంకుడోత్ సురేష్ (సన్నాఫ్ లాల్ సింగ్), గోదావరిఖని గంగానగర్ ప్రాంతానికి చెందినవాడిగా గుర్తించారు. వెంటనే అతనికి సమాచారం అందించారు. బ్యాగ్‌లో రెండు బంగారు గొలుసులు (సుమారు 15 గ్రాములు చొప్పున), ₹30,000 నగదు, సాంసంగ్ గెలాక్సీ మొబైల్ ఫోన్, సోనీ బ్లూటూత్ హెడ్‌ఫోన్స్ తదితర వస్తువులు ఉండగా, వాటి మొత్తం విలువ సుమారు ₹4,65,200గా అంచనా వేశారు. రికవరీ చేసిన బ్యాగ్‌ను ఆర్‌పిఎఫ్



కార్యాలయంలో భద్రపరిచి, యజమాని రాగానే సరైన రసీదు తీసుకుని అప్పగించారు. తన విలువైన వస్తువులు తిరిగి అందుకోవడంతో యజమాని ఆర్‌పిఎఫ్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ ఘటనతో రైల్వే ప్రయాణికుల భద్రతలో ఆర్‌పిఎఫ్ సిబ్బంది అప్రమత్తత మరోసారి స్పష్టమైంది.

# పాడి గేదెల దొంగలు అరెస్ట్

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

చాగల్లు గత కొంతకాలం నుండి గేదెలను దొంగలించుకు పోతున్న ముఠాను చాగల్లు పోలీసులు అరెస్టు చేశారు. చాగల్లు గ్రామంలో రైతులు ఈడుపుగంటి రామకోటేశ్వరరావు మరియు గూడూరి నరసింహారావు కు చెందిన నాలుగు ఆడ గేదెలు మరియు ఒక మగ గేదె దూడను ఎవరో గుర్తు తెలియని దొంగలు దొంగలించకపోయినట్లు, దీనిపై కేసు నమోదు చేసిన చాగల్లు ఎస్సై కే నరేంద్ర తెలిపారు తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ఆదేశాల మేరకు కొవ్వూరు డిఎస్పి దేవకుమార్ మరియు కొవ్వూరు రూరల్ సీఐ కే విజయ్ బాబు ఆధ్వర్యంలో సోమవారం ఉదయం సదరు దొంగతనానికి పాల్పడిన రాజానగరం మండలం పుణ్యక్షేత్రం గ్రామానికి చెందిన ఎర్రంశెట్టి ప్రసాద్ మరియు ఎర్రంశెట్టి నాగప్రసాద్ అని వారిని అరెస్టు చేసి, వారి వద్ద నుండి పైన తెలిపిన గేదెలను రికవరీ చేసినారు. ఇదే కాకుండా సదరు ముద్దాయిల నుండి కొవ్వూరు మండలం, నందమూరు గ్రామంలో దొంగతనానికి పాల్పడిన రెండు గేదెలను మరియు మూడు ఆవులను కూడా రికవరీ చేసినట్లు తెలిపినారు. వీటి విలువ సుమారు



నాలుగు లక్షల రూపాయలు ఉంటుందని ఎస్సై కే నరేంద్ర తెలిపారు.

# మూన్నాళ్ళ ముచ్చటగా ఎమ్మార్పీ రేట్లు

**నర్సాపురం మార్చి 23 నీలగిరి వార్తా ప్రతినిధి**

నర్సాపురంలో గత నాలుగు రోజులుగా బ్రాందీ షాపుల వద్ద ఎంఆర్పి రేట్లకే మద్యం ధరలు భారీ తగ్గింపు అని బోర్డులను ప్రదర్శించారు నర్సాపురం లిక్కర్ తాగే ప్రజలందరూ కూడా ఆనందంతో తేలియాడారు కానీ ఐదవ రోజునే ఎమ్మార్పీ రేట్లకే మద్యం ధరలు అనే బోర్డులను తొలగించిన యాజమాన్యాలు మూడు రోజుల ముచ్చటగా ప్రజలతో ఆడుకున్న బ్రాందీ షాపులో యాజమాన్యాలు దీంతో పేద ప్రజలంతా కూడా ఎమ్మార్పీ రేట్లకే మద్యం అనివెళ్ళగా కాదు సిండికేట్ అయిపోయింది అని మద్యం షాపులు చెబుతున్న వైనం ప్రజలంతా కూడా మూడు రోజులు ముచ్చటగా ఎమ్మార్పీ రేట్లు అని ప్రజలతో ఆడుకున్న బ్రాందీ షాపు యాజమాన్యం తక్షణ అధికారులు కల్పించుకోవాలని ప్రజలు వేడుకుంటున్న వైనం



# కొవ్వూరులో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ పర్యటన





**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు గోష్పాద క్షేత్రంలో పుష్కర ఘాట్ల పరిశీలనపుష్కరాల నేపథ్యంలో తూర్పుగోదావరి జిల్లాలోని కొవ్వూరు పట్టణంలో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ సోమవారం రాత్రి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గోష్పాద క్షేత్రం వద్ద ఏర్పాటు చేస్తున్న పుష్కర ఘాట్లను మంత్రి క్షేత్రస్థాయిలో పరిశీలించి, కొనసాగుతున్న పనులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పుష్కరాలకు భారీగా భక్తులు తరలివచ్చే అవకాశమున్నందున ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని మౌలిక సదుపాయాలు సమకూర్చాలని ఆదేశించారు. మంత్రి వెంట స్థానిక శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ భావన రత్న కుమారి, జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, ఇతర ప్రజాప్రతినిధులు మరియు అధికారులు పాల్గొన్నారు.. అనంతరం కొవ్వూరు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో మంత్రి అధికారులతో విస్తృతంగా చర్చించారు. పట్టణంలో తాగునీటి సరఫరా, మురుగునీటి పారుదల, వీధి లైటింగ్, చెత్త నిర్వహణ, రహదారుల అభివృద్ధి, చెరువుల సుందరీకరణ వంటి అంశాలపై శాఖల వారీగా సమీక్షించారు.. పాత్రికేయుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ 2015 గోదావరి పుష్కరాలు సమయంలో మంత్రిగా పనిచేసిన అనుభవంతో కొవ్వూరు అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు సమకూర్చినట్లు తెలిపారు. అప్పట్లో ప్రారంభించిన మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు పట్టణ ప్రగతికి దోహదపడ్డాయని పేర్కొన్నారు. పుష్కరాల నిర్వహణలో అనుభవం ఉండటంతో ప్రస్తుత ఏర్పాట్లు మరింత సమర్థవంతంగా కొనసాగుతాయని చెప్పారు. కొవ్వూరులో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి రూ. 70 కోట్లతో అమృత్ పథకం కింద టెండర్లు పూర్తి చేసినట్లు మంత్రి తెలిపారు. రాబోయే రెండేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు రూ. 14,000 కోట్లతో భారీ ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.

గత ప్రభుత్వం మున్సిపాలిటీలకు కేటాయించిన సుమారు రూ. 3,000 కోట్ల నిధులను పక్కదారి పట్టించిందని మంత్రి విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం పట్టణాల సమగ్రాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు. కొవ్వూరులో డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారానికి జిల్లా కలెక్టర్తో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. కాకినాడ సమీపంలో నిర్మిస్తున్న వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ పూర్తయిన తర్వాత చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వివరించారు. పట్టణ సుందరీకరణలో భాగంగా ఆధునిక సాంకేతికతతో వీధి లైట్లు ఏర్పాటు చేయడంతో పాటు ప్రధాన చెరువులను అభివృద్ధి చేస్తామని తెలిపారు. వెంకాయమ్మ చెరువు అభివృద్ధికి రూ. 3 కోట్ల మంజూరుకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పుష్కరాల నిర్వహణలో మంత్రి నారాయణకు ఉన్న అనుభవం జిల్లాకు ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి తో ఉన్న సాన్నిహిత్యం కారణంగా అభివృద్ధి నిధులు సమకూర్చడం సులభమవుతోందని తెలిపారు. టిడ్కో గృహాల నిర్మాణానికి రూ. 173 కోట్ల విడుదల కూడా మంత్రి ప్రత్యేక చొరవ వల్లే సాధ్యమైందన్నారు.

మంచినీటి పైప్లైన్ సమస్యలు, వీధి దీపాలు, డ్రైనేజీ సమస్యల పరిష్కారంపై మంత్రి ప్రత్యేక దృష్టి పెట్టారని ఎమ్మెల్యే అభినందించారు. రాజమహేంద్రవరం తరహాలోనే కొవ్వూరు పట్టణాన్ని కూడా అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, దిసభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ జొన్నలగడ్డ సుబ్బారాయ చౌదరి అర్బన్ బ్యాంక్ చైర్మన్ మద్దిపట్ల శివరామకృష్ణ ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని చిన్ని జనసేన ఇంచార్జ్ టీవీ రామారావు ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అభిమానం జనసంద్రమై... జనసందోహం సాక్షిగా అడుగడుగునా జననీరాజనాలు

- కాంగ్రెస్ అభ్యర్థి గొల్లపల్లి శ్రీనివాస్అశోక్ కు బ్రహ్మరథం పట్టిన యానాం ప్రజానికం.. విజయోస్తంటూ ఆశీస్సులు బైక్ ర్యాలీ లో రెపరెపలాడిన హస్తం జెండాలు... దండయాత్ర ... కిక్కిరిసిన పాదయాత్ర, ర్యాలీ..

**యానాం:నీలగిరి వార్తా ప్రతినిధి**

అభిమానం జనసంద్రమైంది అశేష జనావళి సాక్షిగా కాంగ్రెస్ అభ్యర్థి గొల్లపల్లి శ్రీనివాస్అశోక్ కు అడుగడుగునా జననీరాజనాలు పట్టారు. ఒక వైపు వేలాది మంది కార్యకర్తలు, అభిమానులు, మహిళలుతో కలిసి పాదయాత్ర, అనంతరం నిర్వహించిన భారీబైక్ ర్యాలీ తో యానాం ప్రజలు బ్రహ్మరథం పట్టారు. విజయోస్తంటూ ఆశీస్సులు ఇచ్చారు. వేలాది మందితో అశోక్ స్వగృహం నుంచి బయలుదేరిన పాదయాత్ర ఆర్ఎఒ ఆఫీసు వరకు సాగింది. అక్కడ నామినేషన్ పత్రాలను అధికారులకు సమర్పించారు. అనంతరం అక్కడ నుంచి జీపు ఎక్కిన అశోకుడుతో దండయాత్రగా బయలుదేరారు. పాతబస్టాండ్లో భారతరత్న అంబేద్కర్ గారి విగ్రహానికి నివాళులర్పించారు. అక్కడనుంచి కురసాంపేట, దరియాలతిప్ప, గిరియాం పేట, సావిత్రినగర్ వరకు వేలాది మందితో బైక్ ర్యాలీ కొనసాగింది. హస్తం గుర్తుతో మూడు రంగుల కాంగ్రెస్ జెండాలు రెపరెపలాడాయి. కార్యకర్తలు జెండాలు పట్టుకుని అభిమానంతో ఊగిపోయి అప్పడే విజయ సంబరాలు చేసుకున్నారు. తీరగ్రామాల్లో అశోకుడికి జననీరాజనం పట్టారు. ఒఎన్ జిసి పరిహారం సక్రమంగా అందించావంటూ దీవించారు. మళ్ళీ నువ్వే గెలవాలి అంటూ ఆశీస్సులు ఇచ్చారు.విజయం ఖాయం... పేదోడిదే ఆ విజయం: అశోక్:- యానాంలో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని ఆ విజయం పేదోడిదే అవుతుందని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్అశోక్ అన్నారు. బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అర్ధాని దినేష్, కాటంశెట్టి రామ్మూర్తి కాంగ్రెస్ విజయంలో కీలపాత్ర వహిస్తున్నారన్నారు. స్వాతంత్ర్యసముపార్జనలో కాంగ్రెస్ పార్టీ కీలకపాత్ర వహించి బ్రిటీషువారిని దేశం నుంచి పారద్రోలిందని ఆవిధంగానే యానాం ప్రజలు ఎన్ఆర్ కాంగ్రెస్ ను తరిమి తరిమి సాగనంపుతారన్నారు. అందరూ పేదవాడి పార్టీ... కాంగ్రెస్ ...ఆదుకునే హస్తం గుర్తుపైనే ఓటువేయాలని చేతులు జోడించి విజ్ఞప్తి చేశారు.




# పాఠశాలలో భగత్ సింగ్ వర్ధంతి

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని మనోవికాస్ మానసిక పాఠశాలలో సోమవారం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల వర్ధంతిని మాజీ ఆర్మీ జవాన్ రాజేష్ పివ్ హాల్ రాణి పివ్ హాల్ దంపతులు వీరుల చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజేష్ పీవ్ హాల్ మాట్లాడుతూ సెప్టెంబర్ 28, 1907న పంజాబ్లోని లియాల్పూర్లోని బంగా గ్రామంలో కిషన్ సింగ్, విద్యావతి దంపతులకు భగత్ సింగ్ జన్మించారని అన్నారు. ఆంగ్లేయుల వలస పాలన గురించి తాత, తండ్రి నుంచి వింటూ పెరిగిన భగత్ సింగ్ జలియన్ వాలాబాగ్ దుర్ఘటన భగత్ సింగ్ ను తీవ్రంగా కలచివేసిందని అన్నారు. గాంధీజీ సహాయ నిరాకరణ ఉద్యమం విరమించడంతో విప్లవాత్మక మార్గం వైపు వెళ్ళిన భగత్ సింగ్ మొదట నౌజవాన్ భారత్ సభను స్థాపించారని అన్నారు. అనంతరం చంద్రశేఖర్ అజాద్ అధ్యక్షతన నడిచే హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ లో కీలక పాత్ర పోషించారని అన్నారు. లాహోర్ పోలీసు అధికారి జాన్ సాండర్స్ను హత్య కేసు, అసెంబ్లీ బాంబు దాడి వంటి కేసుల కారణంగా ఉరిశిక్ష పడి ఖైదిగా జైలులో



రాజకీయ ఖైదీల హక్కుల కోసం 66 రోజులకు పైగా నిరాహారదీక్ష చేశారని అన్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా 'ఇంక్విలాబ్ జిందాబాద్' నినాదంతో యువతలో స్ఫూర్తి నింపారని 23 ఏళ్ల వయస్సులోనే భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లకు వలస ప్రభుత్వం బలితీసుకుందని పేర్కొన్నారు.

# భగత్ సింగ్ 95వ వర్ధంతిని ఘనంగా నిర్వహించిన ఏఐఎస్ఎఫ్ నాయకులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

భారత కమ్యూనిస్టు పార్టీ కామారెడ్డి జిల్లా కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్. అఖిల భారత విద్యార్థి సమైక్య కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 95వ వర్ధంతిని ఘనంగా నిర్వహించిన ఏఐఎస్ఎఫ్ నాయకులు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా కన్వీనర్ పి. శివప్రసాద్, జిల్లా కో కన్వీనర్ ఎల్. సంపత్ మాట్లాడుతూ భగత్ సింగ్ దేశ స్వతంత్ర పోరాటంలో భగత్ సింగ్, రాజు గురు, సుఖదేవ్ లాంటివారు ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఇంగ్లీష్ ప్రభుత్వాన్ని గడగడలాడించినారని వారన్నారు. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని అదేవిధంగా భగత్ సింగ్ కలలు కన్నా రాజ్యం కోసం యువత పైన మనపై ఉన్నదని వారన్నారు అదేవిధంగా భగత్ సింగ్ యొక్క చరిత్రను పాఠ్యపుస్తకంలో చేర్చాలని అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భగత్ సింగ్ చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని పార డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆయన జయంతి వర్ధంతులను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని వారన్నారు. నిర్వహించకుండా భగత్ సింగ్ లాంటి మహానుభావులు తయారవుతారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తలేవని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని వారన్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు ఎల్. దశరథ్ మాట్లాడుతూ భగత్ సింగ్ లాంటి మహనీయులు పలానా బ్రిటిష్ ప్రభుత్వం నుండి స్వతంత్రం తీసుకొచ్చారని ఉరిని సైతం ముద్దాడిన వీరులు భగత్, రాజు గురు, సుకుదేవ్ లాంటి వీరులను ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం అనారికంగా ఒప్పందం చేసుకొని ఉరిశిక్ష విధించడం జరిగిందని ఆయన అన్నారు. ఇప్పుడు తెల్లదొరలు పోయి నల్ల దొరల పాలన కొనసాగుతుందని ఆయన అన్నారు. భగత్ సింగ్ రాజు గురు సుఖ్ దేవులు దేశాన్ని దోపిడి నుండి విముక్తి పరిచిన రోజు నిజమైన స్వతంత్రం అని వారన్నారని కానీ ఇప్పుడు ఒక మనిషిని మరొక మనిషి దోపిడీ చేస్తున్నారని శ్రమ



దోపిడీ కార్మిక దోపిడీ ఇతర దోపిడీ అనేక రకాల దోపిడీలు చేస్తున్నారని వారన్నారు ఇప్పటికైనా భగత్ సింగ్ చరిత్రను చదువుకునే పుస్తకాలలో పెట్టాలని వారి డిమాండ్ చేశారు. అనంతరం ఆయనకు పూలదండలతో నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కామారెడ్డి జిల్లా కన్వీనర్ పి శివప్రసాద్ జిల్లా కోకన్వీనర్. ఎల్ సంపత్. ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ ముధం ప్రవీణ్. ఏఐఎస్ఎఫ్ నాయకులు గణేష్ నిరంజన్ సాయి రాకేష్ రాజు సన్నీ సురేందర్ ఆనంద్ ఏఐఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు . ఎల్. దశరథ్. ఏ ఐ ఎస్ ఎఫ్. మాజీ జిల్లా ఉపాధ్యక్షులు పి బాలరాజ్ సిపిఐ జిల్లా నాయకులు ఎం మల్లేష్ శ్రీనివాస్ ఎండి రఫిక్. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భీమా భాయి మహిళా మండలి ఆధ్వర్యంలో మహిళలకు చీరల పంపిణీ

**తాళ్లరేవు, మార్చి 23 నీలగిరి వార్తా ప్రతినిధి**

దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి సందర్భంగా భీమాభాయి మహిళా మండలి ఆధ్వర్యంలో తాళ్లరేవు మాధవరాయుని పేటలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. మహిళా మండలి డైరక్టర్ వాసంశెట్టి నందివర్ధన ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం ఏఎంసీ మాజీ చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ, జక్కల ప్రసాద్ బాబు, మాజీ సర్పంచులు వాసంశెట్టి శ్రీనివాస్, కాలా సూరిబాబు, మాజీ ఎంపీటీసీ బొంతు మోహన్, పిల్లి పరదేశ్వరరావు, దున్న మురళి, మహిళా మండలి ప్రతినిధులు పాల్గొన్నారు.

